| 34 | రుణగ్రహీత(లు) పేరు: 1. శ్రీ మల్లికార్జున ఫిల్లింగ్ స్టేషన్ (రుణగ్రహీత) 2. పి శ్రీహరి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. పుష్పాలగాడ మేఘమాల (సహ-రుణగ్రహీత). మంజూరు తేదీ: 31/03/2023 & 29/09/2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005009195 & USFBHYDLOAN000005014670 రుణ మొత్తం: రూ. 2,01,87,791.00 & రూ. 10,29,830/- ఎన్‌పిఎ తేది: 02/11/2025, డిమాండ్ నోటీసు తేది: 07-11-2025 (18.11.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05/11/2025 నాటికి రూ. 3,30,99,438.38 (రూపాయలు మూడు కోట్ల ముప్పై లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది మరియు పైసలు ముప్పై ఎనిమిది మాత్రమే). | ఆస్తి 1: ఆంధ్రప్రదేశ్, మెదక్ జిల్లా, పటాన్‌చెరు మండలం, బహ్రూర్ గ్రామం వద్ద సర్వే నెం. 73 & 77 లలో 1680 చ॥గజాలు, దానికి సమానమైన 1404.6 చ॥మీటర్ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 72/ఎ యావదాస్తి. సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం): తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: యజమానుల భూమి, ఉత్తరం: 100'.0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 72. ఆస్తి 2: ఆంధ్రప్రదేశ్, మెదక్ జిల్లా, పటాన్‌చెరు మండలం, బహ్రూర్ గ్రామం వద్ద సర్వే నెం. 73 & 77 భాగములో 500 చ॥గజాలు, దానికి సమానమైన 418 చ॥మీటర్ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం): తూర్పు: పి. శ్రీహరి భూమి, పడమర: యజమానుల భూమి, ఉత్తరం: 100'.0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 71-ఎ. ఆస్తి 3: తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఘట్‌కేసర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ, ఔటర్ రింగ్ రోడ్ గ్రామకంఠంలోని 101 చ॥గజాలు లేదా 84.4 చ॥మీటర్ల మరియు ఆర్‌సిసి రూఫ్‌తో 294 చ॥అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 3-69/3 (అసెస్‌మెంట్ నెం. 362) యావదాస్తి. సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం): తూర్పు: శంకర్ ఇల్లు, పడమర: జి.పి. రోడ్డు, ఉత్తరం: రాములు ఇల్లు, దక్షిణం: పీర్ల స్థలం. |
| 35 | రుణగ్రహీత(లు) పేరు: 1. సుమయ్య స్టీల్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. అహ్మద్ బిల్ దర్గాం (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. సమీనా సుల్తానా (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 27/01/2024 & 29/08/2024 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005015185 & USFBHYDMSME000003105 రుణ మొత్తం: రూ. 47,00,000.00/- & రూ. 40,56,190.00, ఎన్‌పిఎ తేది: 02/11/2025, డిమాండ్ నోటీసు తేది: 10-11-2025 (15.11.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05/11/2025 నాటికి రూ. 86,99,381.00 (రూపాయలు ఎనభై ఆరు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల ఎనభై ఒక్కటి మాత్రమే). | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి చందానగర్ సర్కిల్ (క్రింద, శేరిలింగంపల్లి మం., మియాపూర్ గ్రా. వద్ద సర్వే నెం. 45 (భాగము)లో 202 చ॥గజాలు లేదా 168.87 చ॥మీటర్ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 13/1 పై ఇంటి నెం. బిల్డర్ ఏరియాతో ఇంటి నెం. 3-1/సివి/ఎస్245/13/1, పిటిఐఎన్ నెం. 1219989580 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 13, దక్షిణం: 20-0 రోడ్డు, తూర్పు: రౌండ్‌గా ఉన్న 30-0 రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 14. |
| 36 | రుణగ్రహీత(లు) పేరు: 1. వందన ఇన్‌ఫ్రాడెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) 2. విష్ణువందన సుబ్బా రెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. విష్ణువందన గౌతమ (సహ-రుణగ్రహీత). మంజూరు తేది: 30/03/2024 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005017652 రుణ మొత్తం: రూ. 1,52,42,313.00, ఎన్‌పిఎ తేది: 02/11/2025, డిమాండ్ నోటీసు తేది: 07-11-2025 (15.11.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05/11/2025 నాటికి రూ. 1,49,35,290.60 (రూపాయలు ఒక కోటి నలభై తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల రెండు వందల తొంభై మరియు పైసలు అరవై మాత్రమే). | ఆస్తి 1: భువనగిరి మున్సిపాలిటీ అవుట్‌స్కర్ట్స్ (క్రింద (నివాస జోన్), తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి టౌన్ మరియు మండలం, బ్లాక్ నెం. 6, వార్డు నెం. 5, "టెంపుల్ టౌన్" వద్ద లేఅవుట్ వద్దగల సర్వే నెం. 728/బి, 729/బి, 732/బి & 733/బి లలో 275.00 చ॥మీటర్ల ఏరియా విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 162 స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం. 152 & 153, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 163, దక్షిణం: ప్లాట్ నెం. 161. ఆస్తి 2: తుర్కయాంజల్ మున్సిపాలిటీ (క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, ఇంజాపూర్ గ్రా. వద్ద సర్వే నెం. 146/, 147/, 148/, 149/, 150/, 151/, 151/2, 158/, 2, 3, 158/3 మరియు 159/ లలో 150 చ॥గజాలు లేదా దానికి సమానమైన 125.41 చ॥మీటర్ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 169 తూర్పు భాగములో మొత్తం ప్లింత్ ఏరియా 1724.8 చ॥అడుగుల (ఒక్కొక్క అంతస్తు 862.4 చ॥అడుగులు) గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగి ఉన్న స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 169 పడమటి భాగము, ఉత్తరం: ప్లాట్ నెం. 168 మరియు 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 170. |
| 37 | రుణగ్రహీత(లు) పేరు: 1. వర్ష ప్రైడ్ ఫుడ్స్ (రుణగ్రహీత) 2. బొమ్మగోని వినోద్ కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. బొమ్మగోని శ్రీలత (సహ-రుణగ్రహీత). మంజూరు తేది: 30/05/2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005010159 రుణ మొత్తం: రూ. 25,47,062.00, ఎన్‌పిఎ తేది: 02/11/2025, డిమాండ్ నోటీసు తేది: 10-11-2025 (15.11.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05/11/2025 నాటికి రూ. 25,09,789.61 (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొమ్మిది వేల ఏడు వందల ఎనభై తొమ్మిది మాత్రమే). | తెలంగాణ రాష్ట్రం, ఎం.ఎం. జిల్లా, సబ్ రిజిస్ట్రార్ నారపల్లి పరిధిలో (క్రింద, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం., పీర్జాదిగూడ మున్సిపాలిటీ వద్ద 90 చ॥గజాలు లేదా 75.24 చ॥మీటర్ల విస్తీర్ణములో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 200 చ॥అడుగులు కలిగిన ఇంటి నెం. 3-44/1 పడమటి భాగము (అసెస్‌మెంట్ నెం. 1198015754) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 15-0 వెడల్పు రోడ్డు, దక్షిణం: వరకుమ్మర అంజయ్య ఇల్లు, తూర్పు: ఇంటి నెం. 3-44/1తూర్పు భాగము, పడమర: మడికంటి కు చెందిన ఇంటి నెం. 3-44. |
| 38 | రుణగ్రహీత(లు) పేరు: 1. ఓమ్ల కిరాణం (రుణగ్రహీత) 2. అనిశెట్టి వినోద్ కుమార్ (సహ-రుణగ్రహీత) 3. శేట్ల భవ్యశ్రీ (సహ-రుణగ్రహీత). మంజూరు తేది: 27/06/2024 రుణ ఖాతా నెం. USFBWARMSME000001624 రుణ మొత్తం: రూ. 10,19,625/-, ఎన్‌పిఎ తేది: 02/11/2025, డిమాండ్ నోటీసు తేది: 07-11-2025 (15.11.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05/11/2025 నాటికి రూ. 10,60,642.22 (రూపాయలు పది లక్షల అరవై వేల ఆరు వందల నలభై రెండు మరియు పైసలు ఇరవై రెండు మాత్రమే). | వరంగల్ జిల్లా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నర్సంపేట పరిధి, వరంగల్ జిల్లా-506349, నల్లబెల్లి మం॥, రుద్రగూడెం గ్రా॥ వద్ద 357.27 చ॥గజాలు దానికి సమానమైన 298.72 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ప్లింత్ ఏరియా ఎంజిటి రూఫ్ 412.00 చ॥అ॥లు & ఎసిసి షీట్స్ 270.35 చ॥మీ॥లు గల డోర్ నెం. 1-25 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అనిశెట్టి భాగ్యలక్ష్మి (దాత) యొక్క మిగిలిన ఖాళీ స్థలం, పడమర: జిపి రోడ్డు, ఉత్తరం: మాసంపెల్లి సుధాకర్ యొక్క ఇల్లు, దక్షిణం: పాండవుల నర్సింగం యొక్క ఖాళీ స్థలం. |
| 39 | రుణగ్రహీత(లు) పేరు: 1. విజయలక్ష్మి స్టీల్ అండ్ సిమెంట్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. వి విజయలక్ష్మి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. బుస్నమోని ప్రమీల (సహ-రుణగ్రహీత) 4. బుస్నమోని శేషు కుమార్ (సహ-రుణగ్రహీత) 5. బుస్నమోని నారాయణ (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 29/07/2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005011367 రుణ మొత్తం: రూ. 51,06,913.00, ఎన్‌పిఎ తేది: 02/11/2025, డిమాండ్ నోటీసు తేది: 07-11-2025 (15.11.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05/11/2025 నాటికి రూ. 48,97,513.25 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల పదమూడు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే). | మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మం॥ అధికారపరిధి క్రింద మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియా, బ్లాక్ నెం. 3 మరియు వార్డు నెం. 7లో 1303.50 చ॥గ॥లు లేదా 1090.0 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన వాణిజ్య ప్లాట్ నెం. డి-14 మరియు డి-14(ఎ) భాగము యావదాస్తి. సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం. (డి. 7), పడమర: 40-0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. (డి. 15), దక్షిణం: ప్లాట్ నెం. (డి. 14). |
| 40 | రుణగ్రహీత(లు) పేరు: 1. యాకరి యాదగిరి (రుణగ్రహీత) 2. యాకరి ప్రీతి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేది: 12/05/2025 రుణ ఖాతా నెం. USFBHYDMSME000014579 రుణ మొత్తం: రూ. 15,50,000.00, ఎన్‌పిఎ తేది: 02/11/2025, డిమాండ్ నోటీసు తేది: 07-11-2025 (15.11.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05/11/2025 నాటికి రూ. 16,40,447.00 (రూపాయలు పదహారు లక్షల నలభై వేల నాలుగు వందల నలభై ఏడు మాత్రమే). | సంగారెడ్డి జిల్లా, జిన్నారం మం॥, మాధారం గ్రా॥ & గ్రామపంచాయతీ వద్ద 171.11 చ॥గ॥లు లేదా 143.06 చ॥మీ॥ల విస్తీర్ణములో మంగ్లూర్ టైల్స్‌తో కవర్‌చేయబడి రూఫ్ ప్లింత్ ఏరియా 400 చ॥అ॥లు కలిగిన నివాసింటి నెం. 4-56/16 (అసెస్‌మెంట్ నెం. 582) యావదాస్తి. సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం): తూర్పు: జి.పి. రోడ్డు, పడమర: జి.పి. రోడ్డు, ఉత్తరం: మంత్రిశంకర్ కు చెందిన ఇల్లు, దక్షిణం: జి.పి. రోడ్డు. |

ఒక వేళ పైన తెలిపిన బకాయిలు **60 (అరవై) రోజులలోగా** తిరిగి చెల్లించుటలో విఫలమైతే సదరు చట్టంలోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఈ క్రింది సంతకముదారు చర్యలు తీసుకొనెదరు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. సదరు చట్టములోని నిబంధన క్రింద ఉల్లంఘించినచో నేరము మరియు శిక్షార్హులు.
డిమాండ్ నోటీసు యొక్క కాపీ క్రింది సంతకముదారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరుకున్నట్లయితే వాటిని ఈ క్రింది సంతకముదారు నుండిఏదైన పని దినములలో కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

**ప్రదేశం: తెలంగాణ,** **సం/- (అధీకృత అధికారి)**
**తేది: 26.11.2025** **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**


# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**అల్వాల్, నవంబర్ 25( నినాదం):** బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవాదాయ- ధర్మాదాయ శాఖ దేవుని అల్వాల్ లో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుటకు సకల ఏర్పాట్లు చేశామని, బ్రహ్మోత్సవా లలో భాగంగా మంగ ళవారం అంకురార్పణతో ప్రారంభం అయి నాయి. భక్తులెల్లరు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొం దాలని ఆలయ ఫౌండర్ ,చైర్మన్ రాజా గోపాల్ సైచర్, కార్య నిర్వహణాధికారి మఠం వీరేశం తెలిపారు, ఈ కార్యక్రమంలో వినయ్ గోపాల్ సైన్సర్ పునరుద్ధరణ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, నిమ్మ సుమతి, అశోక్ రెడ్డి, రామచంద్ర, బాలకృష్ణ, సత్యనారాయణ, శివరామకృష్ణ, సురేందర్ రెడ్డి, విజయ సారథి, ఆచార్య ఆధ్వర్యంలో వంశీ పంతులు రమణయ్య పంతులు సిబ్బంది వెంకటరెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు


తెలంగాణ ప్రభుత్వము
## జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

Gaz. No. 161/2025
ఫైల్ నెం.: G2/1599/2025 తేది: 24.11.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

### ఫారం-6
### ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలములోని మైలారం గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము మైలారం గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.11.32 గుంటలు/సెంట్ల** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు, (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి. యూనిట్-I, నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 11.32 గు॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: మైలారం మండలం: బల్మూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర.నెం. | సర్వే నం./సబ్ డి. నెం. | పట్టా/ఇనాం/ ప్రభుత్వ | భూవర్గీకరణ మెట్ట/తరి | భూసేకరణ ప్రతిపాదించిన విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 80 | పట్టా | మెట్ట | 1.25 | బాలస్వామి జినుకుంట తండ్రి బాలయ్య (1.04) లాడెసాని సైదులు తండ్రి తిర్పలయ్య (0.21) తగిలి చెన్నయ్య తండ్రి మునిలయ్య తగిలి తిరుపతయ్య [illegible] | 82 | 79 | 90/7 | 81 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 89 | పట్టా | మెట్ట | 0.01 | [illegible] తండ్రి జి. బాలయ్య ఉదరి వెంకటయ్య తండ్రి ఉదరి బాలయ్య | 102 | 90/1 | 96 | 88 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 96 | పట్టా | మెట్ట | 0.20 | గడ్డం అంజయ్య తండ్రి కాశన్న (0.05) కటకర్ల ఐక్కమ్మ భర్త బజార్ (0.10) గుడెల్లి అంజమ్మ భర్త అశోక్ (0.05) గుడెల్లి నిరంజన్ తండ్రి చంద్రయ్య కటికర్ల ఐక్కమ్మ భర్త బజారు గుడెల్లి అశోక్ తండ్రి చిన్న ఈదన్న గుడెల్లి తిరుపతమ్మ భర్త చిన్న ఈదన్న గుడెల్లి ఈశ్వరయ్య తండ్రి చంద్రయ్య గజ్జెల సాయిప్రసాద్ తండ్రి రవిందర్ కట్టెకెల్ల లక్ష్మణ్ తండ్రి కట్టెకెల్ల బాలయ్య గుడెల్లి అంజనమ్మ భర్త జి. అశోక్ కటికర్ల భాతమ్మ భర్త కె. ఐక్కయ్య | 97 | 90/1 | 90/5 | 89 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 90 | లావుణి పట్టా | మెట్ట | 5.08 | గడ్డం అంజయ్య తండ్రి కాశన్న (0.20) కటకర్ల ఐక్కమ్మ భర్త బజార్ (0.31 1/2) గుడెల్లి అంజమ్మ భర్త అశోక్ (0.26) లాడెసాని సైదులు తండ్రి తిర్పలయ్య (1.06) గజ్జెల సాయిప్రసాద్ తండ్రి రవింద్ (0.32 1/2) గుడెల్లి సైదులు తండ్రి చంద్రయ్య (0.01) గుడెల్లి ఈశ్వరయ్య తండ్రి చంద్రయ్య (0.05) గడ్డం లక్ష్మయ్య తండ్రి బాలయ్య (0.16) గుడెల్లి సైదయ్య తండ్రి చంద్రయ్య (0.29 1/2) గుడెల్లి మోనయ్య తండ్రి ఈదన్న గుడెల్లి నిరంజన్ తండ్రి ఈదన్న గుడెల్లి రాములు తండ్రి ఈదన్న గుడెల్లి శేఖర్ తండ్రి ఈదన్న గుడెల్లి లక్ష్మయ్య తండ్రి ఈదన్న పల్లె కృష్ణ రెడ్డి తండ్రి బాల్ రాం గుడెల్లి నిరంజన్ తండ్రి చంద్రయ్య గడ్డం చుక్కమ్మ భర్త బాలయ్య గుడెల్లి తిరుపతయ్య తండ్రి చంద్రయ్య గడ్డం పెద్ద మల్లయ్య తండ్రి బాలయ్య గడ్డం చిన్న మల్లయ్య తండ్రి బాలయ్య రఘుకుమార్ తండ్రి రాఘవచారి ఇతరులు | 90/1 | 78 | 90/1 | 80 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | | | లింగయ్య తండ్రి (0.22) గుడెల్లి మోనయ్య తండ్రి ఈదన్న గుడెల్లి నిరంజన్ తండ్రి ఈదన్న గుడెల్లి రాములు తండ్రి ఈదన్న గుడెల్లి శేఖర్ తండ్రి ఈదన్న గుడెల్లి లక్ష్మయ్య తండ్రి ఈదన్న | | | | | | | | |
| 5 | 90/2 | లావుణి పట్టా | మెట్ట | 0.22 | [illegible] | 83 | 74 | 89 | 90/7 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 46 | పట్టా | మెట్ట | 0.13 | [illegible] | 43 | 47 | 42/3 | 45 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 47 | పట్టా | మెట్ట | 1.09 | [illegible] | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 42 | లావుణి పట్టా | మెట్ట | 0.06 | [illegible] | 43 | 49 | 42/2 | 46 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 49 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | 43 | 45 | 45 | 90/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 41 | పట్టా | మెట్ట | 1.26 | [illegible] లాడేసాని వెంకట్ నారాయణ తండ్రి చిన్న బాల్ లింగయ్య తుమ్మ తిరుపతమ్మ భర్త చంద్రమౌళి లాడేసాని చిన్నయ్య తండ్రి లింగయ్య | 40 | 49 | 442 | 42/2 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 40 | పట్టా | మెట్ట | 0.14 | లాడెసాని శ్రీశైలం తండ్రి కృష్ణయ్య (0.03 1/2) లాడెసాని ఓంకారం తండ్రి కృష్ణయ్య (0.03 1/2) లాడెసాని అలివేల భర్త హార్షవర్దన్ (0.03 1/2) లాడెసాని కుర్మయ్య తండ్రి భగవంతు (0.03 1/2) లాడేసాని శేఖర్ తండ్రి రామస్వామి | 37 | 41 | 459 | 39 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తం | | | 11.32 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-I, నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ - I**, నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్ - I, నాగర్కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.25 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్. సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్. సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్.

DIPR RO No. 875/LA-PP-ADVT/PUB/2025-26


# చిట్టాపూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**మల్లాపూర్, నవంబర్25 (నినాదం):** మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో మహిళ ఇందిరా శక్తి పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అర్హులైన మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ చీరలను స్థానిక నాయకులు, గ్రామస్తుల సమక్షంలో పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులకు చేరేలా కృషి చేస్తాం అని అన్నారు. మహిళలకు ప్రభుత్వం నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం లింగారెడ్డి, కొత్తపెల్లి రాజారెడ్డి, కంది బుచ్చిరెడ్డి, యంత్రాల చిన్నారెడ్డి, ఇత్తడి శంకర్, కార్యదర్శి రుత్త అశోక్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**SECUNDERABAD – BOWENPALLY**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**26.02.2026** నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది:

**Muthoot Finance Ltd**
Elevated Ground Floor, Plot No. 8,
Viceroy Residency, Bapuji Nagar,
Main Road, Bowenpally, Secunderabad,
Medchal Malkajgiri District,
Telangana State, Pin - 500011.
Phone No - 04027753338,
09188903650, 09567261859.
Email id : mgbow2333@muthootgroup.com

"ఏదైనా సిగ్గడు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise



## ఖాళీ చేయించే నోటీసు

**వీరికి: 1) మిర్యాల రాంప్రసాద్, తండ్రి కృష్ణయ్య,** ఇం.నం.11-130/1, రాంప్రసాద్ హాస్పిటల్, చండూర్ మండలం, నల్గొండ జిల్లా-508255.
**2) మిర్యాల శ్యామ్ ప్రసాద్, తండ్రి కృష్ణయ్య,** ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్ 5, ప్లాట్ నెం. 36, జె రామారావు అపార్ట్‌మెంట్స్, హుడా కాంప్లెక్స్, సరూర్‌నగర్, హైదరాబాద్-500035.
**ఇక్కడ కూడా:** ఇం.నం.3-12-92/4డి/202, ఉషోదయ రెసిడెన్సీ, రాక్‌టౌన్ కాలనీ, ఎల్‌బి నగర్, హాయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-500068.
**విషయం:** షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తులను ఖాళీ చేయుట కొరకు నివాసులకు నోటీసు.
**రిఫరెన్స్:- Cr1.M.P.No.132/2025, తేది 18-11-2025 ప్రకారం నల్గొండ జిల్లా, నల్గొండ వద్ద చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్ట్ వారి ఆదేశాల మేరకు.**
**సర్/మేడమ్,**
దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తులను భౌతికంగా స్వాధీనం చేసుకునుటకు మరియు వాటిని పిటిషనర్ అనగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చండూర్ బ్రాంచ్** ప్రతినిధిగా అధీకృత అధికారికి అప్పగించుట కోసం నేను అడ్వకేట్ కమిషనర్‌గా నియమించబడ్డానని మీకు తెలియజేయడమైనది. కాబట్టి, షెడ్యూల్ ఆస్తిని ఖాళీగా స్వాధీనం చేసుకోవడానికి వీలుగా ఈ నోటీసు అందిన తేదీ నుండి 15 రోజులలోపు దయచేసి ప్రాంతాన్ని ఖాళీ చేయాలని నేను మీకు తెలియజేయుచున్నాము.
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**
నల్గొండ జిల్లా, చండూర్ గ్రామం & మండలంలో భవనం వయస్సు: 6 సంవత్సరాలు, గ్రామపంచాయతీ పాత డోర్ నెం.12-9/5 & 12/9/6, కొత్త మున్సిపల్ డోర్ నెం.12-11/2/ఎ, బ్లాక్ నెం.12, "నివాస ప్రాంతం" సర్వే నెం. 10 లోపల, ప్లాన్ ప్రకారం మొత్తం ఏరియా 150.0 చదరపు గజాలు = 125.41 చదరపు మీటర్లు, (ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 899.34 చదరపు అడుగులు ఆర్.సి.సి., బాల్కనీ: 260.58 చదరపు అడుగులు, మొదటి అంతస్తు 899.34 చదరపు అడుగులు ఆర్.సి.సి., బాల్కనీ: 260.58 చదరపు అడుగులు గల ఇల్లు. **సరిహద్దులు:** ఉత్తరం: గుర్రం బిక్షమయ్య ఇల్లు, దక్షిణం: సంగిశెట్టి కృష్ణయ్య బహిరంగ స్థలం, తూర్పు: 25-0" వెడల్పు రోడ్డు, పడమర: సంగిశెట్టి నారాయణ ఇల్లు.
**తాటికోలు యాదయ్య, MA.,LL.B.,** న్యాయవాది,
ఇం.నం.5-11-251/5, శాంతి నగర్, లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల దగ్గర,
నల్గొండ-508001 (తెలంగాణ) సెల్: 9912162662
**తేదీ: 24.11.2025**



यूनियन बैंक Union Bank of India
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మిర్యాలగూడ -1 బ్రాంచ్ (SOL ID:56690)** - మహబూబ్‌నగర్ రీజియన్,
డోర్ నెం. 18-704, అశోక్ నగర్, మిర్యాలగూడ-508207. ఫోన్: 9885020290.
ఇ-మెయిల్ ఐడి: UBIN0556696@UNIONBANKOFINDIA.BANK;

DATE: 25-11-2025

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు**
**(30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

దిగువారికి,
**రుణగ్రహీత:** శ్రీ వందిరి రామ కృష్ణ తండ్రి మల్లయ్య, ఇంటి నెం. 18-230, సర్వే నెం. 882, బ్లాక్ నెం. 18, శాంతి నగర్, మిర్యాలగూడ టౌన్ -508207, నల్గొండ జిల్లా, తెలంగాణ. **హామీదారు:** శ్రీ దేశ రెడ్డి కృష్ణ రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి, వద్దంగల్ గ్రామం, తడకమల్ల మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207.
**సర్/మేడమ్,**
[illegible]
**ప్రదేశం: మిర్యాలగూడ** **తేది: 25.11.2025**
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ -1 బ్రాంచ్ (SOL ID: 56690)



यूनियन बैंक Union Bank of India
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మిర్యాలగూడ -1 బ్రాంచ్ (SOL ID: 56690)** - మహబూబ్‌నగర్ రీజియన్,
డోర్ నెం. 18-704, అశోక్ నగర్, మిర్యాలగూడ-508207. ఫోన్: 9885020290.

REF: 56690/SARFAESIA/SALE NOTICE/214414635-4/2025-26 DATE: 25-11-2025

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు**
**(30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

దిగువారికి,
**రుణగ్రహీత:** శ్రీమతి కోడిరెక్క కవిత, భర్త కోడిరెక్క ఆనంద్, చిరునామా-1: ఇంటి నెం. 19-1199 (కొత్తది), 19-34 (పాతది), బ్లాక్ నెం. 19, వినోభా నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508207, మొబైల్ నెం. 8885146462. **చిరునామా-2:** కేరాఫ్. కవిత పై యాష్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్లాట్ నెం. 239, శ్రీనివాస నగర్, తుంగపాహడ్ (గ్రామం, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508207. **1. సహ-దరఖాస్తుదారు/కో-ఆబ్లిగెంట్/హామీదారు:** శ్రీ కోడిరెక్క ఆనంద్, తండ్రి కె. మునయల్య, చిరునామా-1: ఇంటి నెం. 19-1199 (కొత్తది), 19-34 (పాతది), బ్లాక్ నెం. 19, వినోభా నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మండల్, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508207, మొబైల్ నెం. 8885146462. **చిరునామా-2:** కేరాఫ్ కవిత పై యాష్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్లాట్ నెం. 239, శ్రీనివాస నగర్, తుంగపాహడ్ (గ్రామం, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508207. **2. సహ-దరఖాస్తుదారు/కో-ఆబ్లిగెంట్/హామీదారు:** శ్రీ పైల దుర్గారావు, తండ్రి పి అప్పారావు, హోదా: జూనియర్ అసిస్టెంట్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ. చిరునామా-1: ఇంటి నెం. 19-11203, వినోభా నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, చిరునామా-2: ఇంటి నెం. 19-1128, వినోభా నగర్, మిర్యాలగూడ పోస్ట్ %c% మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508207, మొబైల్ నెం. 9963657077. శ్రీమతి కోడిరెక్క ఆనంద్, తండ్రి కె మునయల్య యొక్క చట్టపరమైన వారసులు, చిరునామా-1: ఇంటి నెం. 19-1199 (కొత్తది), 19-34 (పాతది), బ్లాక్ నెం. 19, వినోభా నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508207, మొబైల్ నెం.8885146462. చిరునామా-2: కేరాఫ్ కవిత పై యాష్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్లాట్ నెం. 239, శ్రీనివాస నగర్, తుంగపాహడ్ [illegible]
[illegible]
**ప్రదేశం: మిర్యాలగూడ** **తేది: 25.11.2025**
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ -1 బ్రాంచ్ (SOL ID: 56690)


# కాంగ్రెస్ అండదండతోనే ఇసుక మాఫియా

**చెక్ డ్యామ్‌లను కూల్చినోళ్లని వెంటనే అరెస్టు చేయాలి**
**కెసిఆర్ కడితే రేవంత్ రెడ్డి కూలుస్తున్నాడు**
**కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా అనుమానం**
**టెర్రరిస్టులను మించి పోతున్న ఇసుక మాఫియా**
**మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**





**జమ్మికుంట,నవంబరు25(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అండదండతోనే ఇసుక మాఫియా ఊచకోత కొనసాగిస్తున్నదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని తనుగుల వద్ద ఇటీవల కూలిపోయిన చెక్‌డ్యామ్ ను ఇసుక మాఫియా బాంబులతో పేల్చేసిందని, దీంతో వేలాది మంది రైతులు నష్టపోయారని తెలిపారు. 24 కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన చెక్‌డ్యామ్ ను ఇలా పేల్చేయడం రైతులపై ప్రత్యక్ష దాడి అని అన్నారు. చెక్‌డ్యామ్ పేల్చివేయడంతో సుమారు 2000 ఎకరాలు సాగుకు ఇబ్బంది కలగడం దురదృష్టకరమని, ఈ దుండగులను వెంటనే అరెస్టు చేసి వారి వద్ద నుంచే నష్టం వసూలు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని కెసిఆర్ నిర్మిస్తే రేవంత్ రెడ్డి కూల్చే పాలన వచ్చింది" అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇసుక మాఫియా టెర్రరిస్టులను మించి పోయే విధంగా రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్నా, ప్రభుత్వం మాత్రం చేతులెత్తేసిందని మండిపడ్డారు. రైతులు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులు పక్కన పెట్టి ప్రభుత్వం నిద్ర పోతుందా? అని ప్రశ్నించారు. హుస్నేన్ మియా చెక్ డ్యామ్ కూల్చినప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఈరోజు ఈ ఘటన జరిగేది కాదని హరీష్ రావు గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా ఇదే తరహాలో దాడులు జరిగాయేమో అన్న అనుమానం వస్తోందని, రెండు పిల్లర్లు కుంగి పోయినప్పటికీ ఇప్పటి వరకు మరమ్మతులు చేయించక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పిన ఏడాదికి ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్న హామీ పూర్తిగా ఫ్లాప్ అయినట్లు విమర్శించారు. రెండు సంవత్సరాలు గడిచినా ఒక్క లక్ష ఎకరాలకు కూడా నీళ్లు అందలేదని అన్నారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయిందని చెప్పి, అదే కాళేశ్వరం భాగమైన మల్లన్న సాగర్ నుంచి 8,000 కోట్లు ఖర్చు చేసి మూసి నదిలో నీళ్లు తీసుకురాగలమంటావా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని వెంటనే కాపర్ డ్యామ్ నిర్మాణం చేసి 2000 ఎకరాలకు నీరు అందించే చర్యలు ప్రారంభించాలి అని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు రవిశంకర్, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గందే శ్రీనివాస్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్, పింగిలి ప్రదీప్ రెడ్డి, వీణవంక మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి,ఇల్లంతకుంట మాజీ ఎంపిపి వెంకటేష్, యూత్ నాయకులు అప్పని హరీష్ వర్మ జెకె ఒల్లాల శ్రీకాంత్ కొమ్ము నరేష్ మైనార్టీ నేత మహమ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా పటిష్టచర్యలు

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మహిళా సంఘాలకు భారీగా**

**వడ్డీ లేని రుణాల పంపిణీ**

**ఒక్కరోజులోనే 19,670**

**ఎస్.హెచ్.జీలకు 19.27 కోట్లు**

**జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల**

**వడ్డీలేని రుణాలు పంపిణీ**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 25(నినాదం):** మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తనిస్తూ పటిష్ట చర్యలు తీసుకుం టుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మధిర పట్ట ణంలోని దెందుకూరి రోడ్‌లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో మంగళ వారం నిర్వహించిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్ర మంలో పాల్గొని ఆయన మాట్లా డారు.మధిర నియోజకవర్గంలో మొత్తం 4,782 మహిళా సంఘా లకు ?4 కోట్లు 99 లక్షల వడ్డీ లేని రుణాల సొమ్మును జమ చేసినట్లు తెలిపారు అదే విధంగా జిల్లా వ్యా ప్తంగా 19,670 ఎస్‌హెచ్‌జీలకు ఒక్కరోజులోనే ?19 కోట్లు 27 లక్ష ల వడ్డీరహిత రుణాల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో 4 రోజుల్లో దాదాపు 4 లక్షల చీరలు పంపిణీ పూర్తయినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం త60 కోట్లు వడ్డీ లేని రుణాల పథకం కింద మహిళా సంఘాలకు అందించామని కలెక్టర్ తెలిపారు. మధిర నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా డెయిరీ ద్వారా ఇప్పటి వరకు 250 పాడిపశువులు పంపి ణీ చేసినట్లు తెలిపారు. రెండవ విడత పశువుల పంపిణీ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. బోనకల్ మండలంలో 1.75 కోట్లు వ్యయంతో 9 ఎకరాల్లో పాల ప్రాసెసింగ్ యూనిట్, అలాగే 2 కోట్లతో 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు జరుగు తున్నట్లు వెల్లడించారు.మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల వంటి పలు సం క్షేమ పథకాలను ప్రభుత్వం అమ లు చేస్తున్నట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా మధిర నియో జకవర్గ మహిళలు అభివృద్ధి చెం దాలని సూచించారు.అనంతరం మధిర మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారాయణ, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్డీవో నరసింహా రావు, తహసీల్దారు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణరావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు, మం డల సమాఖ్య సభ్యులు, మహిళ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన ఆర్యవైశ్య జిల్లా కమిటీ



**కొత్తగూడెం, నవంబర్25(నినాదం):** ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘానికి శాశ్వత భవన నిర్మాణానికి తొలి అడుగులో భాగంగా స్థల సేకరణ చేయడంతో పాటుగా జిరాక్స్ కాపీలు అందజేయడం జరిగింది. తన తండ్రి పేరు మీద పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చి ఆ స్థలానికి సంబంధించిన ఒరిజినల్ దృవపత్రాలను చూపెట్టడమే కాకుండా జిరాక్స్ కాపీలను ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు దారా రమేష్ కు అప్పగించారు. దీనిలో భాగంగా సోమవారం సాయంత్రం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును జిల్లా కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థలానికి సంబంధించిన ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసుకోవాలని, భవన నిర్మాణానికి నా వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయ్ భాస్కర్, పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ కూర శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు దారా ధీరజ్, నరేంద్రుల హేమంత్ కుమార్, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్ బాబు, కొయ్యాడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఏడుగురికి జైలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం) :** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 25 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాలతో మంగళవారం కౌన్సెలింగ్ ట్రాఫిక్ సిఐ పబ్బ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ వంశీ కృష్ణ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జా హాన్ ఎదుట హాజరుపర్చగా ఏడుగురికి వారం రోజుల పాటు జైలు శిక్ష 17 మందికి ఒకరికి రూ. 10 వేల చొప్పున, మరొకరికి రూ.11000 జరిమానా విధించారని సిఐ వెల్లడించారు.

# బీసీలకు డిసిసి అధ్యక్ష పదవి పట్ల హర్షం

**భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు**

**తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్**

**పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల**

**జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు**



**ఖమ్మం, నవంబర్ 25 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి అడుగు అభినందనీయమని, ఖమ్మం డిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గానికి చెందిన నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించడం బీసీ వర్గాలకు గర్వకారణం అని, ముఖ్యంగా బీసీ వర్గాలకు రాజకీయ నాయకత్వంలో గౌరవప్రదమైన స్థానాలు కల్పించడం, భాగస్వామ్యం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... బీసీ వర్గాల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దూరదృష్టితో ఎన్ని అవాంతరాలేర్పడినప్పటికీ బీసీలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కల్పించడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, బీసీ జెఏసి చీఫ్ అడ్వైజర్ చేకూరి చైతన్య, బీసీ నాయకులు యాదాల నాగేశ్వరావు, నంద్యాల నరసింహరావు, నరేందర్, శ్రీపతి రామనాథం, సూత్రపు రాంబాబు, మండల రాకేష్, రావులపాటి శ్రీనివాస రావు, సూత్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

**డీఎస్పీ వెంకట్ రెడ్డి**



**కల్వకుర్తి, నవంబర్ 25 (నినాదం) :** సమాజంలోని ప్రజలకు శాంతి భద్రతలను కాపాడం లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ వెంకట్ రెడ్డి వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. సి ఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డిలు డీఎస్పీ కీ పూల మొక్కతో ఘనంగా స్వాగతం పలికారు. ఆనంతరం డీఎస్పి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం. శాంతిభద్రతల పరిరక్షణకు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలో భాగంగా తొలుత పోలీస్ స్టేషన్ పరిసరాలను, పోలీస్ వాహనాలను, సిబ్బంది కిట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సిబ్బంది నిత్యం శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. దొంగతనాలు, నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పురోగతిపై ఎస్సై రాజశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రీవెన్స్‌లను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డి, ఎస్సై-2 రాజశేఖర్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలపై రాజకీయ వివక్షత దుర్మార్గం

**బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు**



**ఖమ్మం, నవంబర్ 25 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు హామీ ఇచ్చారన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున జీవో నెంబర్ 46 ప్రకారం బీసీలకు 22 శాతం అమలు అమలు చేయకుండా 11.7 శాతం అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. జీవో 46 ప్రకారం బీసీలకు 22శాతం రిజర్వేషన్ ను అమలు చేయకుండా 11.7శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దారుణం అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు బీసీ రిజర్వేషన్లుపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు ఒక్క రిజర్వేషన్ కూడా ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ బిసి రిజర్వేషన్లపై పునర్ ఆలోచన చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీలకు 22 శాతం అమలయ్యేంతవరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి జేఏసీ నాయకులు, పిట్టల నాగేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, పెరుగు వెంకటరమణ యాదవ్, కొలిచెలం గీత, చల్ల హనుమంతు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసెక్టమి శస్త్ర చికిత్సల పక్షోత్సవంపై అవగాహన

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు**



**ఖమ్మం, నవంబర్ 25(నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, జిల్లాలో పక్షం రోజులపాటు వైద్య ఆరోగ్య సిబ్బందికి వ్యాసెక్టమి అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవం పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు.కుటుంబ సంక్షేమ మరియు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే పురుషుల భాగస్వామ్యం తప్పనిసరి అని, ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన కుటుంబం, పురుషుల భాగస్వామ్యంతోనే ఈ కల నిజం అవుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు. పురుషులకు కోత, కుట్టు లేని వ్యాసెక్టమి ( ఎన్ ఎస్ వి ) కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సులువైనది, సురక్షితమైనది. భర్తగా ఇది పురుషుల బాధ్యత, కేవలం ఐదు నిమిషాలలో ఈ ఆపరేషన్ చేయబడుతుంది. అపోహలు వీడండి. ఈ ఆపరేషన్ వలన శరీర పటుత్వానికి గాని దాంపత్య జీవితానికి గాని ఎలాంటి ఆంటంకం రాదు. కుటుంబ నియంత్రణ సేవలు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలోఉచితంగా కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహిస్తామని, మహిళలకు చేసే ట్యూబెక్టమి ఆపరేషన్ కన్నా పురుషులకు చేసే వాసెక్టమి ఆపరేషన్ చాలా సులువైనది, మెరుగైనది, కోత, కుట్టు లేనిది, ట్యూబెక్టమి వల్ల మహిళలకు కోత పెట్టాలి, కుట్లు వేయాలి, నొప్పి వుంటుంది, రిస్క్ ఉంటుంది, అనేస్తీషియా ఇవ్వాల్సి ఉంటుంది, 7నుంచి 10 రోజుల వరకు పూర్తి రెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది, కాబట్టి మహిళల బాధ, ఫీజికల్ బర్డెన్ తగ్గించడంలో వాసెక్టమి మంచి ఎంపిక కాబట్టి పురుషుల భాగస్వామ్యం పెంచాలని, ఫ్యామిలీ ప్లానింగ్ బాధ్యతను భార్య భర్తలిద్దరు సమానంగా పంచుకోవాలని, ఎన్ ఎస్ వి అన్నది సులభమైన, తక్కువ నొప్పితో కూడిన, దీర్ఘకాలిక సురక్షితమైనది, పురుషుల సామర్థ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదు అన్నారు.కాబట్టి పురుషుల భాగస్వామ్యన్ని పెంచే విధంగా వారికి పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. బి. చందు నాయక్, స్థాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

**ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులతో సమీక్ష**



**ఖమ్మం ప్రతినిధి నవంబర్25:(నినాదం):** జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహిం చేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో మంగళవారం ఎన్ని కల నిర్వహణపై సమీక్షించారు. అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేం దుకు కేటాయించిన విధులు సమర్థవంతంగానిర్వర్తించాలన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధ నల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎఫ్ఎస్ టి టీములు, జోనల్ అధికారులు, రూట్ అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణకు కావాల్సిన వాహనాల ఏర్పాట్లు చేయాల న్నారు. వాహనాల ఆవశ్యకత ను బట్టి ఏర్పాట్లు ఉండాలన్నారు. రవాణా, విద్యాశాఖ, పంచాయతీ శాఖలు వాహనాల ఏర్పాట్లపై సమన్వయం చేసుకోవాలన్నారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి లకు సంబం ధించి 15 బృందాల ఏర్పాటు చేయాలన్నారు. మండల అభివృద్ధి అధికారులతో సమన్వయం చేసు కొని బృందాల ఏర్పాట్లు చేయాల న్నారు.ఎన్నికల సిబ్బంది భోజనా లు, టిఏ లపై ఖర్చుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక చేయాల న్నారు. ఎంసిఎంసి కమిటీ ఏర్పా టు చేది, ఖర్చుపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నోటిఫికేషన్ నాటి నుండి ఖచ్చితంగా అమలు చేయా లన్నారు.ఎన్నికల సామాగ్రి సేకరణ పూర్తిచేయాలన్నారు. పీవో, ఏపీవోల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిబం ధనల మేరకు చేపట్టాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా పూర్తిచేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఎంవిఐ వెంక టరమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## కోటగల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్షికోత్సవంలో ధర్మపురి సంజయ్



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం) :** నగరంలోని కోటగల్లిలో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం 8వ వార్షికోత్సవ మహోత్సవంను మంగళవారం సుగంధం మున్నూరుకాపు సంఘం వారు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామి వారి కళ్యాణం,పుణ్యవచనం, సుదర్శన హోమం, పూర్ణహుతి,అన్నదానం కార్యక్రమాలు జరిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ పూజా కార్యక్రమానికి నగర తొలి మేయర్, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజయ్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.ఆయనకు పూజారులు గోత్ర నామాలతో సంకల్పం చేసి ఆశీర్వచనాలు అందించారు.అనంతరం కుల పెద్దలు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. వార్షికోత్సవం పురస్కరించుని ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో సంజయ్ భక్తులకు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటగల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం స్థాపించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 8వ వార్షికోత్సవ మహోత్సవంనకు తనను ఆహ్వానించడం స్వామి వారి దర్శన భాగ్యం కల్పించినసుగంధం మున్నూరుకాపు సంఘం కోటగల్లి కుల పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుగంధం ఆర్టీసీ గంగాధర్, శ్రీనివాస్,గంగన్న, వినయ్, లుంగి శ్రీనివాస్,రమణ,నగుర్తి శివ కుమార్, చింతకాయల రాజు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు



**కల్వకుర్తి, నవంబర్ 25 (నినాదం) :** ఈనెల 28, 29 తేదీల్లో కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి డి ఎస్ యు జిల్లా మహాసభల సందర్భంగా విద్యార్థులకు క్రీడా, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ తెలిపారు. మంగళవారం పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి డి ఎస్ యు జిల్లా మహాసభల సందర్భంగా పాఠశాలలు, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు, అలాగే భారత రాజ్యాంగంలి అనే అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నవంబర్ 29న జరిగే మహాసభ కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంతోష్ కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, శివ, విశాంత్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మహిళా అభ్యుదయం

**డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ**

**చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళా రంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అభ్యుదయం సాధిస్తుందని అన్ని రంగాల్లో అభ్యుదయం సాధిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ మండలం పాల్దా గ్రామంలో 24, మోపాల్ మండలం న్యాల్కల్ గ్రామంలో 39 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పంపిణీ చేశారు. గుండారం గ్రామంలో రూరల్ నియోజకవర్గానికి 550 మహిళా సంఘాలకు సంబంధించి రూ. 6కోట్ల 80 లక్షల రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని, చిరు వ్యాపారలకే పరిమితం కాకుండ పెద్ద పెద్ద వ్యాపారాలు చేసుకునేందుకు చేయూత అందిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని భూపతిరెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని, ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అడిగిన వారందరికి రేషన్ కార్డులను సైతం మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్నారని, దీంతో ఓర్వలేని టిఆర్ఎస్ బిజెపి నాయకులు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే గడిచిందని రాబోయే మూడు సంవత్సరాల్లో మిగతా హామీలను సైతం పూర్తి చేసి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి అండగా నిలవాలని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, నాయకులు శ్రీధర్, జనార్దన్, సతీష్, రాజేష్ శర్మ, గంగా ప్రసాద్, భోజన్న గంగాధర్, కిరణ్ రావు, ఒడ్డెన్న,శ్రీధర్, ఉమ్మాజీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో**

**పాల్గొన్న నగర మేయర్ నీరజ**



**ఖమ్మం, నవంబర్25(నినాదం):** రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఖమ్మం నియోజక వర్గం సంబంధించి 996 మహిళా సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న బియ్యం ప్రభుత్వం అందించడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు పలు చోట్లకు వెళ్లి పని చేసుకునే సౌలభ్యం లభించిందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు ఐకమత్యంతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి చేరుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. రఘునాథ పాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ మంత్రివర్యులు అమలు చేస్తున్నారని, ఇక్కడే సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, స్వామి నారాయణ విద్యాసంస్థలు, మెడికల్ కళాశాల సైతం ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. పిల్లలను మంచిగా చదివించి, ఉన్నతులను చేయాలన్నారు.

అనంతరం జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ, ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించి 1395 మహిళా స్వయం సహాయక సంఘాలకు గాను, 996 సంఘాలకు 99.95 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బును స్వయం సహాయక సంఘ సభ్యులు ఒక గ్రూప్ గా కూర్చొని, ఆలోచన చేసి, సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మనకు ఇచ్చిన దానిని పదింతలు చేసేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్. హన్మంత రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కార్పొరేటర్లు లక్ష్మి, నీరజ, వైష్ణవి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఏపిఎం జ్యోతి, మండల సమాఖ్య బాధ్యులు శ్రీలక్ష్మి, ఉపేంద్రమ్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

**రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు**

**అధికారుల సమీక్షలో చంద్రబాబు నిర్ణయం**

**అమరావతి, నవంబర్25(నినాదం):** ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌లో చేయూతను ఇచ్చే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళిక అమలుపై మంత్రులు, అధికారులతో సీఎం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ధి కలిగేలా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. డ్రిప్, సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టింది. మారుతున్న ఆహారపు అలవాట్లు, డిమాండ్ ఉన్న పంటల సాగు, టెక్నాలజీ వాడకం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హార్టికల్చర్ పంటలకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## హోంగార్డు అశ్లీల నృత్యాలు

**విధుల నుంచి తప్పించిన ఎస్పీ**

**విజయవాడ, నవంబర్25 (నినాదం):** హోంగార్డు అశ్లీల నృత్యాలు వైరల్ కావడంతో అతడిని విధుల నుండి తప్పించిన ఎస్పీ. కంకిపాడు రూరల్ సిఐ జీప్ డ్రైవర్ అజయ్ కుమార్ చిన్నారుల ఎదుట అశ్లీల నృత్యాలు చేయడంపై జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంగార్డు అజయ్ కుమార్ అసభ్యకర నృత్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతన్ని విధుల నుంచి తప్పించారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడంపై జిల్లా ఎస్పీ మండిపడ్డారు. హోంగార్డు నృత్యాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్థానిక పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీస్ సిబ్బంది ప్రవర్తన పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచేలా ఉండాలని, అప్రతిష్ఠకు గురి చేసేలా ఎవరు వ్యవహరించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా **BUTCHIREDDY PALEM** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **26.02.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, D.No.2-7-138,
B K Heights, Jonnawada Road Circle,
Bombay Highway, Opp RTC Bus Stand,
Buchireddypalem, S.P.S.R Nellore District,
Andhra Pradesh State, Pin – 524305.
Phone No - 08622252234,
09188903375, 08138911908.
Email id : mgbut2369@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి"

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుకుంటున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

**మరో వాయుగుండం ఏర్పడే అవకాశం**

**రెండు అల్పపీడనాలతో**

**భారీ వర్షాలకు ఛాన్స్**



**విశాఖపట్నం, నవంబర్25(నినాదం):** బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే.. మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా, గురువారంలోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంపై మరోసారి వరుణుడు తన ప్రతాపం చూపనున్నాడు. ఈనెలాఖరున రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 6 గంటల్లో ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ అదే ప్రాంతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. ఆ తదుపరి 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఉపరితల ఆవర్తన ప్రభావంతో కొమోరిన్, నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక పరిసర ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఇప్పటికే కేంద్రీకృతమై ఉన్నట్లు చెప్పింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు... పలు చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా వాతావరణ అధికారులు కీలక సూచనలు చేశారు. మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. అయితే తుఫాన్ తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. గత గణాంకాల ప్రకారం.. నవంబరులో ఏర్పడే తుపాన్లు చాలావరకు పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు వెళుతుంటాయి. కొన్ని మాత్రం ఏపీ, తమిళనాడు తీరాలను తాకాయి. సాధారణంగా అల్పపీడనం ఏర్పడ్డాక దాని గమనంపై దాదాపు స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు దీనిపై సరైన స్పష్టత లేదని, తుపానుగా బలపడిన తర్వాతే దీని దిశ, గమనం, తీరాన్ని తాకే కేంద్రంపై అంచనాకు రాగలమని నిపుణులు తెలిపారు. కొమొరిన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం నైరుతి బంగాళాఖాతంలో కొమొరిన్, శ్రీలంక పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తర్వాత ఇది మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. వీటి ప్రభావంతో మంగళ, బుధవారాల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. 29న రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు, 30న బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. ఇప్పటికే వెళ్లిన మత్స్యకారులు గురువారం లోగా ఒడ్డుకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది. మలక్కా జలసంధి సమీపంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడుతుందని, ఈ నెల 30 నాటికి బలహీనడపతుందని పలు వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. కొమొరిన్ ప్రాంతంలో ఏర్పడనున్న అల్పపీడనం తర్వాత బలపడుతుందని, డిసెంబరు 1 నాటికి తమిళనాడు, దక్షిణ కోస్తా మధ్యలో తీరం దాటుతుందని సూచిస్తున్నాయి.

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసు(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు ల పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ తుపాకుల మల్లికార్జున్ తండ్రి టి. లక్ష్మయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి కత్తి శైలజ భర్త తుపాకుల మల్లికార్జున్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 6-976, చంద్ర మౌళి నగర్, గిరిజన కాలనీ, కోవూరు, నెల్లూరు జిల్లా-524137. రుణ ఖాతా నెం. AP/NLR/NLOR/A000001148. | 16-08-2025 రూ. 7,42,602/- | 22-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్, కోవూరు మండలం, పెద్దపడుగుపాడు పంచాయతీ, పెద్దపడుగుపాడు గ్రామం, సర్వే నెం. 117, ఎల్.పి. నెం. 122, 6వ వార్డు, చంద్రమౌళి నగర్, డోర్ నెం: 6-976, అసెస్‌మెంట్ నెం: 2107 ఇంటి స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తుపాకుల మల్లికార్జున ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్, పడమర: సిమెంట్ రోడ్, ఉత్తరం: పసుపులేటి ధనమ్మ స్థలం. ఈ సరిహద్దులలో 14 అంకణాలు లేదా 112 చ॥గ॥ల విస్తీర్ణం, 93.66 చ॥మీ॥ల స్థలం, అందులో 9 1/2 అంకణాలు లేదా 684 చ॥అ॥ల స్లాబ్ ఇల్లు, బాత్రూమ్, లెట్రిన్, అక్కడ, ఈ ఇంటి ఫిక్స్‌డ్ డోర్స్, డోర్ ఫ్రేమ్‌లు, విండోస్ సీలింగ్ మెటీరియల్స్, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, వైరింగ్ మొదలైనవి మరియు అక్కడ ఉన్న అన్ని సౌలభ్య హక్కులను అనుబంధంగా చేర్చడం. | | |
| 2 | 1. శ్రీమతి కంచి ప్రసన్న భర్త కె. సుందర్ రాజా ...రుణగ్రహీత, 2. శ్రీమతి కంచి ప్రవల్లిక తండ్రి కె. సుందర్ రాజా ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ కంచి సుందర్ రాజా తండ్రి కె. శ్రీనివాసులు ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 301, మూడవ అంతస్తు, రవీంద్రనగర్, కొండయపాలెంగేట్, లలితా ఫ్యాన్సీ దగ్గర, నెల్లూరు - 524004. రుణ ఖాతా నెం. AP/NLR/NLOR/A000000332. | 10-07-2025 రూ. 8,60,003/- | 20-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు మండలం, దగదర్తి గ్రామపంచాయత్ మరియు గ్రామం, సర్వే నెం. 311-1, ఇంటి అసెస్‌మెంట్ నెం. 348తో ఇంటి యావదాస్తి. స్థలం సరిహద్దులు: ఉత్తరం: బల్ల మల్లికార్జున ఇల్లు, దక్షిణం: షేక్ బాబులు స్థలం, తూర్పు: జడపల్లి సీనయ్య ఇల్లు, పడమర: వీధి. వీటిలో 30 అంకణాలు లేదా 240 చ॥గ॥ల స్థలం, 10 అంకణాలు లేదా 720 చ॥అ॥లు లేదా ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, గ్రౌండ్ ఫ్లోర్‌లో 1 అంకణం లేదా 72 చ॥అ॥ల ఆర్‌సిసి లాట్రిన్ మరియు బాత్రూమ్, ఈ స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ మొదలైనవి, మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 3 | 1. శ్రీ కోసూరు మాధవ తండ్రి భాస్కరయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి కోసూరు హేమలత భర్త కె. మాధవ ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 10-59, శివాలయం వీధి, కల్యాకగొల్లు, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా-524305. రుణ ఖాతా నెం. AP/NLR/NLOR/A000000161. | 07-07-2025 రూ. 6,62,456/- | 20-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, కలయకగొల్లు గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం. 130 20 అంకణాలు విస్తీర్ణం లేదా 160 చ॥గ॥ల ఖాళీ స్థలం దీనిలో 720 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్‌తో కూడిన స్థలంలోని అసెస్‌మెంట్ నెం: 381లో ఇంటి డోర్ నెం: ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శెట్టిపల్లి రవీంద్ర ఇంటి స్థలం, దక్షిణం: పుట్టు మురళి ఇంటి స్థలం, తూర్పు: ముగ్గ సుబ్బయ్య స్థలం, పడమర: రాజా వీధి | | |
| 4 | 1. శ్రీ కట్టా శ్రీకాంత్ తండ్రి కె. వెంకటేశ్వర్లు ....రుణగ్రహీత, 2. శ్రీమతి మేనపాటి అరుణ భర్త కట్టా శ్రీకాంత్ ...సహ-రుణగ్రహీత, నివాసం: కొండా బిట్రగుంట, పిఓ: బిట్రగుంట, నెల్లూరు జిల్లా-524142. రుణ ఖాతా నెం. AP/NLR/NLOR/A000000868. | 16-08-2025 రూ. 7,34,867/- | 20-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా మరియు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిస్ట్రార్, బోగలు మండలం, పాత బిట్రగుంట గ్రామపంచాయతీ ఏరియా, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, బిట్రగుంట మజారా, కొండ బిట్రగుంట గ్రామం, సర్వే నెం. 400-1, ఇంటి స్థలం యొక్క అసెస్‌మెంట్ నెం: 1058 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు ఉత్తరం: గండల్ల రామతులసమ్మ ఇల్లు. ఈ సరిహద్దులలో 18 అంకణాలు లేదా 144 చ॥గ॥ల విస్తీర్ణములో 792 చ॥అ॥ల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, బాత్రూమ్, లాట్రిన్, అక్కడ, ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, విండోస్ సీలింగ్ మెటీరియల్స్, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు మొదలైనవి మరియు సంబంధిత అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 26-11-2025 (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# చిన్న వ్యాపారులను ఆదుకోండి

**అభివృద్ధి పేరుతో వారిని రోడ్డున పడేయవద్దు**

**మంత్రి ఫరూక్‌ను కలిసి కోరిన సిఐటియూ నేతలు**

**నంద్యాల, నవంబర్25(నినాదం):** నంద్యాల నూనెపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులకు న్యాయం చెయ్యాలని సిపిఎం, సీఐటీయు నాయకులు రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కోరారు. నూనెపల్లి అభివృద్ధి పేరుతో, సుందరీకరణ పేరుతో ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులను ఆదుకోవాలన్నారు. వీరి సమస్యల పై రాష్ట్ర మంత్రిని కలిసి సిపిఎం, సీఐటీయూ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఫ్లై ఓవర్ ప్రారంభమైన నాటి 30 సంవత్సరాల నుండి చిరు వ్యాపారస్తులు చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం జరిగిందని, ఆ ప్రాంతంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం అనుకుంటుందని ప్రజలంతా చర్చించుకుంటున్న నేపథ్యంలో బ్రిడ్జి కింద చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని కుటుంబ పోషణ కోసం గడుపుతున్న వారి జీవితాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. కావున వారందరి కోసం కర్నూలు లో మాదిరిగా రాబోయే కాలంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమంలో గదులు నిర్మించి వారికే ఇవ్వాలని ఆలా చెయ్యడం వల్ల మున్సిపాలిటీకి కూడా ఆదాయం సమకూరే అవకాశం ఉందని మంత్రికి తెలిపారు. నూనెప్లలె -కోవెలకుంట్ల జంక్షన్ నుండి బ్రిడ్జి కింద పార్కు ని ఏర్పాటు చెయ్యాలని, అదేవిధంగా నూనెప్లలె ప్రాంత ప్రజల సౌకర్యార్థం కోసం ప్రభుత్వమే లైబ్రరీని ఏర్పాటు చేయాలని, ఆటోలు నిలుపుకునేందుకు స్టాండ్ కోసం స్థలం కేటాయించాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థాలను తీర్చాలని కోరారు. అనంతరం మంత్రి ఫరూక్ స్పందిస్తూ మీరు ఇచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని అధికారులతో చర్చించి ఎలాగైనా న్యాయం జరిగేలా చూస్తానని నూనెప్లలె ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వారు మంత్రికి వివరించారు.

# రైతులు మిశ్రమ పంటలపై దృష్టిపెట్టాలి

**కర్నూలు, నవంబర్25(నినాదం):** ప్రకృతి వ్యవసాయంపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టి, అధిక దిగుబడులు పొందాలని పత్తికొండ ఏ డి ఏ మోహన్ విజయ్ కుమార్ అన్నారు. పత్తికొండ మండల పరిధిలోని హోసూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని లబ్ధి గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఖరీఫ్, రబీ సీజన్ లో కొర్ర, సజ్జ, మినుములు, చిరుధాన్యాలు మిశ్రమ పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు తెలియజేశారు. రైతులు సాగుచేసిన పంటలపై సూచనలు సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రియాజ్ భాష, శ్రీనాథ్, రైతు సేవా సిబ్బంది మాబు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి ఎయిమ్స్‌కు చెవిరెడ్డి తరలింపు



**విజయవాడ, నవంబర్25(నినాదం):** మద్యం కుంభకోణం కేసులో ఏ38గా ఉన్న వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని జైలు అధికారులు చికిత్స కోసం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం బాగాలేదని చెప్పడంతో ముందుగా ఆయనను విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అయితే రెండు రోజులుగా తన కాళు వాపు వస్తున్నాయని, వెరికోస్ వీయిన్స్ ఉందని జైలు అధికారులతో చెవిరెడ్డి చెప్పారు. వాస్కులర్ సర్జన్‌కు చూపించాలని కోరడంతో సాధారణ పరీక్షల నిమిత్తం ఆయన్ను నిన్న విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం.. మంగళగిరిలోని ఎయిమ్స్‌కు రిఫర్ చేస్తూ సూపరింటెండెంట్ ఎయిమ్స్‌కు లేఖ రాశారు. ఎయిమ్స్ నుంచి అధికారిక అనుమతి రావడంతో ఇవాళ ఉదయం విజయవాడ జైలు నుంచి చెవిరెడ్డిని ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం తదుపరి నిర్ణయం తీసుకునే వీలుంది.

# 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి

**ఉగాదిలోగా మరో అయిదు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం**

**మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి**



**అమరావతి, నవంబర్25(నినాదం):** 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి చేసినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మరో అయిదు లక్షల ఇళ్లు ఉగాదిలోగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంత వరకు ప్రారంభం కాని ఇళ్లు 3 లక్షల 30 వేల ఇళ్లు ఉన్నాయని వివరించారు. 15.59 లక్షల ఇళ్లు ఈ అయిదేళ్ళలో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వమనే స్ఫూర్తితో సీఎం, మంత్రులు పనిచేస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టెక్నాలజీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటున్నామన్నారు.గృహనిర్మాణ శాఖ విషయంలో మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసిన సందర్భంగా కీ హ్యాండోవర్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని కూడా వైసీపీ వివాదం చేసిందని మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 8 లక్షల 627 ఇళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. అలాగే జగన్ సీఎంగా ఉన్నప్పుడు కేవలం 6 లక్షలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ అని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రివ్యూలో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశం చేయిస్తామని చెప్పారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించేందుకు కామన్ వాల్‌తో కలిపి కట్టుకోవడానికి జీవో ఇస్తామన్నారు.8 లక్షల ఇళ్లు శాంక్షన్ అయితే 30 శాతం మాత్రమే పూర్తి చేశారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. గత వైసీపీ హయాంలో ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించే స్కీంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ తీసుకున్న రాక్రీట్ నిర్మాణ సంస్థ.. స్కీంకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. 47 వేల 850 ఇళ్లు తీసుకుని నిర్మిస్తామని చెప్పి ఎక్కడా పూర్తి చేయలేదన్నారు. 80 కోట్ల రూపాయలు అవకతవకలు చేశారని విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. రాక్రీట్ సంస్థపై క్రిమినల్, సివిల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికైనా ఆప్షన్ 3లో పేమెంట్ కింద చివరి దశలో ఉన్న నిర్మాణాలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

# ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

- మార్కాపురం, మదనపల్లె, పోలవరం ఏర్పాటు
- కేబినేట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు సిఎం అంగీకారం

**అమరావతి, నవంబర్25(నినాదం):** ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా ఈ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పులు చేర్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

# ఉద్భవ్-2025' పేరుతో డిసెంబర్‌లో జాతీయ స్థాయి



**అమరావతి, నవంబర్25(నినాదం):** 'ఉద్భవ్-2025' పేరుతో డిసెంబర్‌లో ఏపీలో జాతీయ స్థాయి ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్, లోగోను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో తొలిసారి జాతీయ స్థాయి ఉద్భవ్-2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 3, 4, 5 తేదీల్లో పోటీలు వైభవంగా నిర్వహిస్తున్నాం. 22 రాష్ట్రాల నుంచి 1800 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నాం. కేఎల్ యూనివర్సిటీలో 12 వేదికలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తాం అని సంధ్యారాణి తెలిపారు.

# ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి హామీ

- మంత్రి నారా లోకేశ్‌తో గుడిసె ఆదికృష్ణమ్మ భేటీ

**కర్నూలు, నవంబర్25(నినాదం):** ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మ తెలిపారు. మంగళగిరిలో నారా లోకేష్ ను కలిసి ఆదోనిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించామని ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోని జిల్లాగా ఏర్పాటుకు పునరాలోచన చేయలన్నారు. జిల్లాగా ఏర్పడే అన్ని అర్హతలు ఆదోని కి ఉందన్నారు. చాలా సంవత్సరాల నుండి ప్రజల్లో ఉన్న డిమాండ్‌ను గౌరవించాలని కోరామన్నారు. 44 గ్రామాలు కలిగి ఒకే మండలంగా ఉందని ఆదోనిని 3 మండలాలుగా విభజన చేయాలని కోరామన్నారు. పరిపాలన సులభతరం కావడానికి, ప్రజలకు సేవలు త్వరగా అందడానికి ఆదోని ప్రాంతాన్ని 3 మండలాలుగా విభజించాలని విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కొరకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరామన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పనకు పరిశ్రమలు నెలకొల్పాలని ఆదోని పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు, స్టార్టప్ సపోర్ట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు స్థాపించాలని కోరామన్నారు. ఆరోగ్యం , విద్యా రంగాల బలోపేతం ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకీకరించడం, కొత్త కోర్సులు అందుబాటులో ఉండేలా కాలేజీలు ఏర్పరచాలని మంత్రి లోకేష్ కు అభ్యర్థించామన్నారు. ఆదోని స్థితిగతులపై తనతో పూర్తి సమాచారం ఉందని అక్కడ ప్రజలకు మేలు కలిగేలా చర్యలు తీసు కుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

# పోలీస్ కస్టడీకి జోగి రమేశ్

**నేటినుంచి నాలుగురోజులు విచారణ**



**విజయవాడ, నవంబర్25(నినాదం):** నకిలీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు అనుమతితో ఆయనను విచారించనున్నారు. ఈ మేరకు నేటి నుంచి 4 రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఎక్సైజ్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసులో జోగి రమేష్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ2గా ఉన్న అద్దేపల్లి జగన్‌మోహన్ రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే మొదటి నుంచి ఈ వ్యవహారం వెనుక జోగి రమేష్ ఉన్నారని, ఆయన సమక్షంలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై అధికారులు ఇప్పటికే అద్దేపల్లి బ్రదర్స్‌ను రెండు సార్లు విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ స్కామ్‌లో జోగి రమేష్ పాత్రపై జనార్దన్ రావు, జగన్‌మోహన్ రావు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ పరిణామల నేపథ్యంలో జోగి రమేష్‌ను 10 రోజుల పాటు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం 4 రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చింది. ఎపీ లిక్కర్ స్కామ్‌లో జోగి రమేష్ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఏపీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు జోగి రమేష్ నకిలీ మద్యం గురించి వార్తలను లీక్ చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారీకి ఆదేశించారని, ఆ సమాచారాన్ని వైసీపీ మీడియాకు లీక్ చేశారని అధికారులు నిర్ధారించారు. జోగి రమేష్ సూచనల మేరకే తాము నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దన్ రావు పోలీసుల ముందు అంగీకరించిన విషయం తెలిసిందే.

# ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు

- రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**అమరావతి, నవంబర్25(నినాదం):** లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి మొదలు పెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ-లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులను అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంపై ఈ ఏపీ-లింక్ దృష్టి పెట్టబోతోంది. రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఒక ఎండీతో పాటు, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు సేవలిందిస్తారు. అలాగే సలహా కమిటీని, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీ-లింక్ వ్యవహరించనుంది. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని, అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.




# తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ!

ఎడిటోరియల్

పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ దానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు. కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతంనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్ధం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్దితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్దతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్ధం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం-2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో-46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే పక్రియ. ఎప్పుడూ ఇదే పద్ధతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే-2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే-2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందరగోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఋజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి. అలాగే పారదర్శకంగా రిజర్వేషన్ల అమలు, ఎన్నికల నిర్వహణ జరగాలి. అప్పుడే ప్రభుత్వ నిజాయితీ కనిపిస్తుంది.

# సుబ్రహ్మణ్య ఆరాధనకు ఉద్దిష్టమైనది సుబ్రహ్మణ్య షష్ఠి

మార్గశిర శుద్ధ షష్టిని సుబ్రహ్మణ్య షష్టి అంటారు. దీనినే చంపా షష్ఠి, ప్రవార షష్ఠి, సుబ్బరాయుడు షష్టి, తమిళు లు దీనిని స్కంద షష్టి అని అంటారు. మార్గశిర శుద్ధ షష్ఠినాడు దేవసేనతో సుబ్రహ్మణ్య స్వామికి వివాహము జరిపించిన దిన నేపథ్యాన్ని "శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి" గా వ్యవహరిస్తారు.

శివుని కుమారుడైన సుబ్రహ్మణ్య స్వామి కి..షణ్ముఖుడు, స్కందుడు, కార్తికేయుడు, వేలాయుధుడు, శరవణభవుడు, గాంగేయుడు, గుహుడు, సేనాపతి, స్వామి నాధుడు, సుబ్రహ్మణ్యుడు, మురుగన్, అనే పేర్లు ఉన్నాయి .

పూర్వం మూడులోకాలను భయ భ్రాంతులచే పీడిస్తున్న "తారకాసుర" అనే రాక్షస సంహారం కోసం దేవతలు బ్రహ్మదేవుని శరణు వేడారు. బ్రహ్మ ఈశ్వర తేజాంశ సంభవుని వల్లనే తారకుడికి మరణం ఉంటుందని అని తెలపగా శివుని దేవతలు ఒప్పించి, హిమవంతుని పుత్రిక అయిన పార్వతీదేవితో వివాహం జరిపించారు. ఒకనాడు పార్వతీ పరమేశ్వరులు ఏకాంత ప్రణయానందగా ఉన్న సమయంలో అగ్నిదేవుడు పావురం రూపంలో వారి ఏకాంత మందిరంలోకి వెళ్ళగా, గమనించిన పరమ శివుడు తన దివ్య తేజస్సును ఆ అగ్నిహోత్రునిలోకి ప్రవేశ పెడతాడు.

దానిని భరించలేక ఆ దివ్య తేజమును గంగానదిలో విడచి పెడతాడు. ఆ తేజము నదిలో స్నానమాడుచున్న షట్‌కృత్తికల దేవతల గర్భాన ప్రవేశిస్తుంది. ఆ రుద్ర తేజమును వారు భరించలేక పొదలలో విసర్జిస్తారు. ఆరుముఖాల తేజస్సుతో ఒక దివ్యమైన బాలుడుగా ఉద్భవిస్తాడు.

ఈ విషయం తెలుసుకున్న పార్వతీ పరమేశ్వరులు రుద్రాంశ సంభూతునిగా ఆ షణ్ముఖుని అక్కున చేర్చుకుని కైలాసం తీసుకుని వెళతారు. ఆ బాలుడు గంగాగర్భంలో తేజో రూపంలో ఉన్నందుకు గాంగే యుడని, షట్ కృత్తికలు వానిని పెంచి పెద్దచేసిన కారణం వల్ల మరియు ఆరుముఖాలు కలవాడు అగుటవల్ల షణ్ముఖు డని, కార్తీకేయుడని, అతడు



గౌరీశంకరుల పుత్రుడగుటచే కుమారస్వామి అని, సుబ్రహ్మణ్య స్వామి అని పేర్లతో పిలువ బడ్డాడు.

కారణజన్ముడైన ఈ బాలున్ని పార్వతి పరమేశ్వరులు దేవతలు కోరిక మేరకు కుమార స్వామిగా చేసి, దేవతల సర్వసైన్యాధ్యక్షునిగా నియ మించి పరమేశ్వరుడు "శూలం" మొదలైన ఆయుధాలను ఇవ్వగా, ఆ జగన్మాత పార్వతి కుమారుని దీవించి "శక్తి" అను ఆయుధాలను ఇచ్చి సర్వ శక్తివంతుడిని చేయగా నెమలి వాహనారూఢుడై ఆరు ముఖాలు పన్నెండు చేతులతో ఉగ్రరూపం దాల్చి ఆరు చేతుల తో ధనస్సులను మరో ఆరు చేతులతో బాణాలు ధరించి రాక్షస సేనను ఒకేసారి సంహరించాలని తలచి "సర్పరూపం" దాల్చి రాక్షసు లను, భీకర యుద్ధములో తారకాసురుని సంహరించి విజయుడైనాడు.

సర్వశక్తి స్వరూపుడైన ఈ స్వామికి దేవేంద్రుడు దేవసేనతో వివాహము జరిపించిన ఈ రోజును "శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి" గా పిలుచు కుంటున్నాము, "శ్రీవల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి" వారికి భక్తులు కళ్యాణో త్సవములు, సహస్రనామ పూజలు అత్యంత వైభవంగా జరుపుతూ ఉంటారు.

ఈ స్వామి ఆరాధనవల్ల నేత్రరోగాలు, చర్మవ్యాధులు తగ్గుతాయని పెళ్లికాని వారికి వివాహం జరిగి సత్ సంతాన సౌభాగ్యం కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యములతో వర్ధిల్లు తారని భక్తుల విశ్వాసం. అలా సంతానం కలిగిన వారు శ్రీ స్వామివారి సహస్ర నామాలలో ఇష్టమైన పేరును వారి బిడ్డలకు పెట్టుకుంటారు.

సుబ్రహ్మణ్యానికి పాము పూజకు సంబంధం ఉంది. మూలాధారము నుండి సహస్రారము వఱకు వెన్నెముక (బ్రహ్మదండి) మధ్యనుండి సర్పాకారముగ వ్యాపించి యుండు కుండలినీ శక్తి అన బడు సుషుమ్నానాడియే సుబ్రహ్మణ్యేశ్వరుడు. అజ్ఞాన దశ యందు మనస్సు ప్రపంచాభిముఖమై యుండుటం చేసి వృత్తులన్నియు సుషుమ్నా మార్గమున అధోముఖ వ్యాప్తి కలిగి యుండునపుడు కుండలి నీ (సర్పము = సుబ్రహ్మణ్య ము) పుచ్ఛము సహస్రార మందును, శిరస్సు మూలాధార మందును గలిగి యుండును. సమాధినిష్ఠ, (జ్ఞానావస్థ) యందు పుచ్ఛము మూలాధార మందును, శిరస్సు సహస్రార మందును కలిగి యుండును. అపుడు సర్పాకారుడగు సుబ్రహ్మణ్యుడు తన పడగ సహస్రార కర్ణిక యందుండు శివునిపై యుండును. ఈ కారణము వలన శివుꣳడు నాగాభరణుడు అయినాడు. శివున కాభరణమగుట చేత సర్పరూపియగు సుబ్రహ్మణ్యు నకు పూజ్యత కలిగింది.

జాతకంలో కుజ దోషం, కాలసర్ప దోషంచే సకాలంలో వివాహం కానివారు వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణాలను షష్ఠినాడు చేయటం కనిపిస్తుంది. నాగ ప్రతిష్ట చేసిన వారికి సంతానం కలుగుతుందనే నమ్మకం భక్తులలో ఉంది. తమిళ నాడు ప్రాంతాలలో ఈ రోజున కావడి మొక్కును తీర్చటం ఆనవాయితీగా కనిపిస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# రిజర్వేషన్లలో బిసిలకు న్యాయం దక్కేనా?

## పంచాయితీల్లో బిసిల కోటాపై సర్వత్రా అనుమానాలు.. పలుచోట్ల తప్పుల తడకగా సాగిందంటూ నిరసనలు

**పంచాయితీ ఎన్నికలకు సంబంధించి బిసి రిజర్వేషన్ల కేటాయింపులో గందరగోళం నెలకొన్నదని పలు బిసి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కోటా గతం కంటే తగ్గిపోయింది. అన్ని జిల్లాల వివరాలను సేకరించి త్వరలోనే సీఎస్‌ను కలిసి ఫిర్యాదుచేస్తాం అని అంటున్నారు. న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ అన్యాయంపై తక్షణం స్పందించాలని వారు కోరుతున్నారు.**




కోటా తగ్గింపునకు వ్యతిరేకంగా 30న చలో హైదరాబాద్ నిర్వహిస్తాం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చాలా జిల్లాల్లో గతంలో కంటే బీసీ కోటా తగ్గిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కనీసం ఇప్పటికే ఉన్న బీసీ రిజర్వేషన్లకే రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతున్నదని మండిపడ్డారు. వాస్తవంగా 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18శాతం నుంచి 22.79 వరకు రిజర్వ్ అయ్యాయి.కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక కొత్త పంచాయతీలు ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం బీసీలకు 16 నుంచి 20 శాతానికి మించి రిజర్వేషన్లు దక్కడంలేదని వివరిస్తున్నారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒకటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, గత ఎన్నికల్లో కంటే కనీసం రెండు మూడు స్థానాల వరకు బీసీ కోటాను తగ్గించారని ఆందోళన వ్యక్తం చేసారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేస్తూ జీవో-46 విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను, వార్డు మెంబర్ స్థానాలకు 2024 ఇంటింటి సర్వే లెక్కలను పరిగణన లోకి తీసుకోవాలని స్పష్టంచేసింది. అయితే, రాష్ట్రాలు నిర్వహించిన కులగణన సర్వేలకు చట్టబద్ధత లేదని, పారదర్శకత ఉండబోదని, ఆ సర్వే గణాంకాలు చెల్లబోవని కేంద్రం ఇప్పటికే అనేకసార్లు స్పష్టంచేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. జనాభాగణన అంశం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలోని అంశం. గణాంకాల సేకరణ చట్టం-2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉన్నది. స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వ శాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించాలి. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీ గా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మక అధ్యయనం చేయాల్సి ఉంటుంది. తుదకు అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుదకు కేంద్రం ఆమోదంతో ఆ గణాంకాలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునే అవకాశముంటుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.160 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2024 నవంబర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో మొత్తంగా 3.7 కోట్ల మంది జనాభా ఉండగా, అందులో 96.9శాతం మందిని సర్వే చేసి వివరాలను సేకరించిందని అంటున్నారు. ఆ లెక్కనే 100 శాతం కరెక్టని కాంగ్రెస్ చెప్పుకుంటోందని అంటున్నారు. అయితే స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది. కులాలు, ఉపకులాల వారీగా వివరాలను మాత్రం గోప్యంగా దాచిపెట్టింది. పూర్తిస్థాయి నివేదికను వెల్లడించకపోవడం, అభ్యంతరాలను స్వీకరించకపోవడంతో సర్వే గణాంకాలకు సాధికారత లేకుండా పోయిందని పలు బిసి నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, తాజాగా ఆ గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుని స్థానిక రిజర్వేషన్లు ఖరారు చేయాలని మార్గదర్శకాలు జారీచేయడంపై చర్చ కొనసాగుతున్నది. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని కేంద్రం గతంలోనే స్పష్టంచేసింది. దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనలో కులగణనను కూడా నిర్వహించాలని ఆ కమిటీ నిర్ణయించింది. అందుకు సంబంధించి షెడ్యూల్‌ను కూడా ఇప్పటికే ప్రకటించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవడం ఇప్పుడు అనేక వివాదాలకు తావిస్తున్నది. ఈ క్రమంలో యా స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల రొటేషన్ పక్రియను సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారనే ఆరోపణలొస్తున్నాయి. 2019కి ముందు ఏర్పడిన పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు మాత్రమే రొటేషన్ వర్తిస్తుంది. 2019 తరువాత ఏర్పడిన నూతన పంచాయితీలు, మండలాలు, జిల్లాలకు రొటేషన్ వర్తించదు. మొదటినుంచి రోస్టర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. రొటేషన్ ఎలా చేయాలంటే తొలుత ఎస్టీ జనరల్, మహిళలు, ఎస్సీ జనరల్, ఎస్సీ మహిళలు, బీసీ జనరల్, బీసీ మహిళలు, జనరల్ స్థానాలుగా మార్చాలి. ఈ రొటేషన్ క్రమాన్ని కూడా పాటించలేదని తెలుస్తున్నది. అంతేకాకుండా, కొన్ని స్థానాలకు 2011 జనాభాల లెక్కలను, మరికొన్ని స్థానాలకు 2024 ఇంటింటి సర్వే జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం కూడా గందరగోళానికి దారితీసిందని పలువురు వివరిస్తున్నారు. కొన్ని స్థానాల రిజర్వేషన్‌ను మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగించారని అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రొటేషన్ క్రమం వల్ల ఎక్కువగా బీసీలకు అన్యాయం జరిగిందనే విమర్శలున్నాయి.

# ప్రజాస్వామ్య మనుగడకు వెన్నెముక రాజ్యాంగం




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దశ, దిశా,నిర్దేశాలు, విధి విధానాలు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులు, హక్కుల గురించి తెలియజేసే లిఖిత మైన మహత్తర గ్రంథమే భారత రాజ్యాంగం. ప్రభుత్వ పరిపాలన ఎలా ఉండాలో, ప్రజలకు పాలకులు ఏ విధమైన పరిపాలన చేయాలో తెలియజేసే శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల సమన్వయం ఎలా ఉండాలో తెలిపేదే భారత రాజ్యాంగం. మన రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా చెప్తారు. ఇది దేశ ప్రజలకు ఒక భగవద్గీత, ఖురాను, ఒక బైబిల్ లాంటిదని చెప్పవచ్చును. రాజ్యాంగంలో 448 అధికరణాలు, 12 షెడ్యూల్ కలవు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే రాజ్యాంగ ముసాయిదాను రూపకల్పన చేశారు. అందుకు ఒక కమిటీగా రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సభ్యులను పరోక్ష ఎన్నిక ద్వారా, భారత్ సంస్థానాల నుండి 93 మంది, రాష్ట్ర శాసనసభల ద్వారా 292 మంది, చీఫ్ కమిషనర్ ప్రావిన్స్ ప్రతినిధుల నుండి నలుగురిని, ఇలా 389 మంది సభ్యులతో రాజ్యాంగ పరిషత్ నిర్మాణం జరిగింది. దీనిని రాజ్యాంగ సభ గా చెప్పుకుంటారు. 1947 జూన్ మాసంలో అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటెన్ ఆధ్వర్యంలో దేశ విభజన జరిగింది. ఆయన సూచన మేరకు రాజ్యాంగ పరిషత్ (రాజ్యాంగ సభ) సభ్యుల సంఖ్యను 299 మందికి కుదించారు. ఈ రాజ్యాంగ సభ మొట్టమొదటి సమావేశం 1946 డిసెంబర్ 9న ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో 211 మందితో సమావేశం జరిగింది. దీనికి డాక్టర్ సచ్చిదానంద సిన్హా ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానాఅబుల్ కలాం ఆజాద్, జేబీ కృపలానీ, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సరోజినీ నాయుడు, టంగుటూరి ప్రకాశం పంతులు మొదలైనవారు ఈ సభలో సభ్యునిగా ఎన్నుకోబడ్డారు. వారి నేతృత్వంలో స్వతంత్ర భారత రాజ్యాంగం ముసాయిదాను తయారు చేశారు. ఈ ముసాయిదా కమిటీ (డ్రాఫ్ట్ కమిటీ) అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను 1947 ఆగస్టు 29న ఎన్నుకున్నారు.

రాజ్యాంగ నిర్మాణం: స్వతంత్ర భారత దేశానికి వెన్నుముకగా చెప్పుకునే భారత రాజ్యాంగం నిర్మాణానికి 2 సంవత్సరాల,11 నెలల, 18 రోజులు పట్టింది. రాజ్యాంగ రాతప్రతిని తయారు చేయుటకు రాజ్యాంగ సభ 11 సార్లు, సుమారు 165 రోజులు సమావేశమైంది. రాతప్రతిని తయారుచేసే క్రమంలో 2473 ప్రతిపాదనలు రాగా వాటిని పరిశీలించి 7635 సవరణలు చేసి రాతప్రతిని తయారు చేయడం జరిగింది. ఈ రాత ప్రతిని 1949 నవంబర్ 26 న రాజ్యాంగ ఆమోదించారు.1950 జనవరి 24న రాజ్యాంగ ప్రతి పై సంతకాలు చేశారు.ఆ తరవాత రోజున రాజ్యాంగ సభ రద్దయి జనవరి 26, 1950 న భారత రాజ్యాంగాన్ని అమలు లోకి తీసుక రావడం జరిగింది.

మన రాజ్యాంగాన్ని రూపొందించడానికి సుమారు 64 లక్షలు ఖర్చు కావడం జరిగింది.రాజ్యాంగాన్ని

ప్రేమ్ బిహారీ నారాయణ్ రాయ్ జాదా ఇటాలిక్ కాలిగ్రఫి లో చేతి తో రాశారు . ప్రతి పేజీని అందంగా తీర్చి దిద్ది ఇంగ్లీష్,హిందీ భాషల్లో సైతం రాయడం జరిగింది దీనిని పార్లమెంట్ భవన్ లోని గ్రంథాలయం లో హీలియం వాయువు నింపిన పెట్టెలో భద్రపరిచారు.ఈ రాజ్యాంగాన్ని పరిపాలన సౌలభ్యం కోసం కొన్ని సందర్భాలలో సవరణలు చేస్తుంటారు.

మన రాజ్యాంగం భారతీయుల స్వేచ్ఛ,సమానత్వ, సౌభ్రాతృత్వం పట్ల నిబద్ధతను తెలుపుతుంది. మొదటగా భారతదేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా పేర్కొన్నారు. ఆ తర్వాత 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్వసత్తాక, సౌమ్య వాద, లౌకిక, ప్రజాస్వామ్య , గణతంత్ర రాజ్యంగా అవతరించింది.భారత రాజ్యాంగం ఐక్యత, సమగ్రత, వైవిద్యత ల సమాహారం అని , దేశాన్ని ముందుకు నడిపే చోదక శక్తి రాజ్యాంగానికి ఉంటుందని గత సంవత్సరం రాజ్యాంగ సభ చారిత్రక 250 వసంతాల సమావేశాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉద్ఘాటించారు.2015 లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం చరిత్ర, ప్రాముఖ్యత గూర్చి నేటితరం యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించి నరేంద్ర మోడీ నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకోవాలని ప్రకటన చేశారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని గతంలో న్యాయ దినోత్సవంగా, సంవిధాన్ దివాస్ గా పిలుస్తారు. ఆ సందర్భంగా ముంబై లోని హిందూ మిల్స్ కంపౌండ్ లో అంబేద్కర్ స్మారక చిహ్నానికి పునాదిరాయి వేశారు. దేశం గర్వించే విధంగా స్మారక చిహ్నాన్ని నిర్మించడం జరిగింది. ఇది భారతీయులందరికీ గర్వకారణం.రాజ్యాంగం అనేది దేశ పరిపాలన వ్యవస్థకు ఒక అద్దం అలాంటిది. ఒక దిక్సూచి, ఒక వెన్నెముకగా చెప్పుకోవచ్చును. పాలకులు రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలి తప్ప దాని పరిధి దాటి పోకూడదు. కానీ కొన్ని సందర్భాల్లో అనుభవం లేని పాలకులు ప్రాతినిధ్య సభలలో అడుగు పెట్టడం వల్ల ప్రజాస్వామ్య విలువలు అడుగంటి పోతున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలు సమాజంలో గొప్పగా అమలు కావాలంటే ముందుగా మన గ్రంథమైన "రాజ్యాంగం 'విలువలు, ఆదర్శాలు, చట్టసభల నిర్మాణం, న్యాయపరమైన సలహాలు , సూచనలు ఇలా అనేక అంశాలపై పాలకులకు అవగాహన కలిగినప్పుడే అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు అమలు అవుతాయని చెప్పవచ్చు. గతంలో రాజ్యాంగ దినం గూర్చి పాఠశాల ,కళాశాల, విశ్వవిద్యాలయాల స్థాయిలో వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ , డిబేట్, లాంటివి నిర్వహిస్తూ, రాజ్యాంగ ప్రవేశిక, ప్రతిజ్ఞ, రాజ్యాంగ నిర్మాణం పై అవగాహన కల్పించడం జరిగింది . కాబట్టి ఆ దిశగా రాజ్యాంగం నిర్మాణం విలువలు, రాజ్యాంగ చరిత్ర గురించి ముఖ్యంగా ప్రాతినిధ్య సభలోని ప్రతినిధులు,యువత, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, అవగాహన చేసుకున్నప్పుడే సుపరిపాలన ప్రజలకు చేరువ అవుతుందని చెప్పవచ్చును.

కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా
(నవంబర్ 26, భారత రాజ్యాంగ దినం సందర్భంగా) 9848445134.
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

మొదటి పేజీ తరువాయి...

డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

## రెండేళ్లు పూర్తవుతున్నా నూతన అక్రిడిటేషన్లు జారీ చేయని ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...



ఈ విధంగా ముందుకు సాగితే మరో రెండు సంవత్సరాలు అయినా కొత్త అక్రిడిటేషన్‌లు జారీ అవుతాయా అనే అనుమానం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన కార్డులను మూడు నెలలకు ఒకసారి గత సంవత్సర కాలంగా పొడిగిస్తూ స్టిక్కర్లు అంటించుకుని తిరగడం జర్నలిస్టుల పరిస్థితి ఏ స్థాయికి చేరిందో స్పష్టమవు తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 23 వేల అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయగా, ప్రస్తుతం వాటి సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తోందన్న అనుమానం జర్నలిస్టుల్లో నెలకొన్నదని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పంచేసే ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ ఉండాలని అప్పుడు ఇస్తే ఇప్పుడు వాటిని ఏ విధంగా కోతపెట్టాలనే ఆలోచన చేస్తుండటం వల్లే ఈ ఆలస్యం జరుగుతుందనే చర్చ జర్నలిస్టుల్లో నెలకొందని వారు ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ రానుండటం, ఒకదాని తర్వాత ఒకటి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్డుల జారీ ప్రక్రియపై ఎలాంటి స్పష్టత లేకపోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు.మరో నెల రోజులు గడిస్తే మరో స్టిక్కర్ వేసుకోవాల్సిన దుస్థితి జర్నలిస్టులకు వస్తుందన్నారు. చిన్న పత్రికల జర్నలిస్టులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎంపానెల్మెంట్, అప్‌గ్రేడేషన్‌లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై తక్షణమే సమాచార శాఖ మంత్రి, మీడియా అకాడమీ చైర్మన్, కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పరిష్కార చర్యలు చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య



ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్‌ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంథాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.



# వైకుంఠ ఏకాదశి దర్శనాలు

మొదటి పేజీ తరువాయి...

మినహా వీఐపీ దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. వైకుంఠ ద్వార దర్శన రోజులైన డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీని నిలిపివేస్తున్నట్లు తెలిపింది. మొదటి మూడు రోజుల వైకుంఠ ద్వారా దర్శనాలకు నవంబర్ 27న ఉదయం 10 గంటల నుండి డిసెంబర్ 1న సాయంత్రం 5 గంటల వరకు తితిదే వెబ్‌సైట్ , తితిదే యాప్, వాట్సాప్‌లో ఏపీ గవర్నమెంట్ బాట్‌లో తితిదే ఆలయాల విభాగంలో ఎలక్ట్రానిక్ డిప్‌కు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఎలక్ట్రానిక్ డిప్ వివరాలు వెల్లడిస్తారు.

# ఐ బొమ్మ రవిని మేమే పట్టుకున్నాం

### ఆయన భార్య ఎలాంటి సమాచరం ఇవ్వలేదు: సీసీఎస్ అడిషినల్ సీపీ శ్రీనివాస్

**హైదరాబాద్, నవంబర్ 25 (నినాదం):** ఐబొమ్మ రవి కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఐబొమ్మ రవి కేసుపై సీసీఎస్ అడిషినల్ సీపీ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవికి బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ద్వారా డబ్బులు వచ్చేవని అన్నారు. యాడ్ బుల్ కంపెనీ రవికి చెందినదేనని తెలిపారు. యాడ్స్ ద్వారా వచ్చిన డబ్బుల్ని యాడ్ బుల్ కంపెనీకి మళ్లించారని చెప్పారు. ఇమంది రవి ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించాడని వెల్లడించారు. . 'ఐబొమ్మ, బప్పం సైట్లను రవి స్నేహితుడు నిఖిల్ డిజైన్ చేశాడు. ఐబొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తోనే దొరికాడు. రవి భార్య మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయి. మూవీరూల్జ్, తమిళ్‌ఎంవీ లాంటి పైరసీ సైట్లు ఇంకా నడుస్తున్నాయి. పైరసీ సైట్ల నిర్వాహకులను పట్టుకునే పనిలోనే ఉన్నాం. ఐబొమ్మ పాపులర్ అయ్యాక.. దానిపేరును చాలామంది వాడుకుంటున్నారు.

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

మొదటి పేజీ తరువాయి...

(మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.



# మహిళాభ్యుదయానికి వడ్డీలేని రుణాల పంపిణీ

### చెక్కులు అందచేసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం):** మహిళాభ్యుదయానికి ప్రజా ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ మూడో దశ చేపట్టిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ధర్మపురి నియోజకవర్గంకు సంబంధించిన వడ్డీలేని ఋణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభంతో పాటు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉదేశ్యంతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందనీ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను మహిళలలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్డీ లేని రుణాల పంపిణీ గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ మూడో దశలో భాగంగా జగిత్యాల జిల్లాలో 2025-26 వ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 11,825 స్వయం సహాయక సంఘాలకు రూ.10.69 కోట్లు వడ్డీ లేని ఋణాలు విడుదల అయ్యాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని తెలిపారు. అర్హులైన వారికి చెక్కులు అందచేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలో 10 వేల 853 ఇండ్లు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తిచేసి గృహప్రవేశానికి ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళాసోదరిమణులు, ఆర్డీవో మధుసూదన్ , డీఆర్డీఓ రఘువరన్,ఎమ్మార్వో, ఎంపీడీవో,సంబంధిత అధికారులు నాయకులు పాల్గొన్నారు




# ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం

మొదటి పేజీ తరువాయి...

వ్యూహాత్మక భాగస్వామ్యానికి సమగ్ర రోడ్ మ్యాప్ ను రూపొందిస్తామన్నారు. మంగళవారం రాజ్ భవన్ లో నిర్వహించిన "తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ -2)" ప్రారంభోత్సవంలో ఆయన విశిష్ఠ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకునే గొప్ప మనస్సు తెలంగాణ ప్రజలది అని వివరించారు. కనెక్టివిటీ, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి సవాళ్లను సైతం అధిగమించి డిజిటల్ అక్షరాస్యత, ఐటీ స్కిల్లింగ్, ఫిన్ టెక్, డిజిటల్ సర్వీస్ లను ఈశాన్య రాష్ట్రాలు అందిపుచ్చుకుంటున్నాయన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భావితరాల అవసరాలకు అనుగుణంగా నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఆ దిశగా రేపటి తెలంగాణ కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ, ఏఐ సిటీ, దేశంలోనే తొలి ఏఐ ఆధారిత డేటా ఎక్స్ ఛేంజ్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అకడమిక్ కరిక్యులం... కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ హబ్ గా మార్చుతాయన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో స్టార్టప్ లను ప్రోత్సహించేందుకు టీ హబ్ తరహాలోనే "వన్ బయో" పేరిట ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. 2047 నాటికి "భారత్" సూపర్ పవర్ గా మారాలంటే దేశంలోని ప్రతి ప్రాంతం ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కలిసి ఎదగాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమన్నారు. రాబోయే రోజుల్లో నార్త్ ఈస్ట్ తెలంగాణ టెక్ కారిడార్, జాయింట్ ఇన్నోవేషన్ ల్యాబ్స్, బయో ఇంక్యుబేటర్స్ క్రియేటివ్ టెక్ స్టూడియోలు, గ్రీన్ ఎనర్జీ కొలాబరేషన్స్ తదితర అంశాల్లో ఈశాన్య రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామన్నారు.

# ముక్కుతున్న ఆ గాసం.. అమాత్యుల లిక్కర్ ఫ్యాక్టరీల కోసం..

మొదటి పేజీ తరువాయి...

విచారకరం. ప్రస్తుతం గోదాములో ఉన్న దొడ్డు బియ్యం నాన్ కండిషన్లోకి వెళ్లిపోయాయి.గతంలో టెండర్ నిర్వహించి 17 పలకగా ఇప్పుడు సగం ధర కూడా కొనుగోలు చేసే పరిస్థితులు లేవు. రూ 450 కోట్లకు వడ్డీ రూపంలో రూ 16 కోట్లు అదనపు భారం పడింది. 450 కోట్లు అదనంగా 16 కోట్లు మొత్తం 466 కోట్ల విలువైన బియ్యం ఇప్పుడు అమ్మకానికి పెడితే 100 కోట్లు కూడా వచ్చే పరిస్థితులు ఉండవనేది సివిల్ సప్లై అధికారులు చెబుతున్న మాట. రాష్ట్ర సివిల్ సప్లై శాఖ అధికారులు నెలల లక్షల్లో జీతాలు మేస్తూ ఆపై అడ్డగోలు సంపాదిస్తూ ప్రజల సొమ్మును గంగపాలు చేయడం కోసం గీసిన వ్యూహంలో సక్సెస్ అయ్యారు. సీజన్ల వారీగా రైతుల నుంచి వస్తున్న ధాన్యం మరాడించి బియ్యం పెట్టడానికి గోదాములు ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. దొడ్డు బియ్యం గోదాముల నిండా ఉండగా ప్రస్తుతం మిల్లర్లు పెడుతున్న బియ్యం నిలువ చేయడానికి గోదాములు ఖాళీ లేకపోవడంతో మిల్లర్లు డిఫాల్ట్ అవుతున్నారనేది మిల్లర్లు చెబుతున్న మాట.

### జిల్లా గోదాముల్లో రూ 30 కోట్ల దొడ్డుబియ్యం..

జగిత్యాల జిల్లాలో దాదాపు లక్ష్మెట్రిక్ టన్నుల దొడ్డుబియ్యం గోదాముల్లో మూలుగుతుంది గత ఆరు నెలల నుంచి ఈ దొడ్డుబియ్యం గోదాములతో పార్టీ చేశారు గోదాములు ఖాళీ లేకపోవడంతో సీజన్లో వారీగా వచ్చే ధాన్యాన్ని మరణించి మిల్లర్లు ఇచ్చే బియ్యం నిల్వ చేయడం కోసం గోదాము లేకపోవడంతో అధికారులు సమయానికి బియ్యం తీసుకోకపోవడం మిల్లర్లకు శాపంగా మారింది దీంతో మిల్లర్లు బియ్యం పెట్టే పరిస్థితి ఉన్న కూడా అధికారులు తీసుకోకపోవడం వలన మిల్లర్లు చాలామంది డిఫాల్ట్ లిస్టులో నమోదు అవుతున్నారు ఇది ఏంటి అని ప్రశ్నిస్తే మిల్లర్లకు సమాధానం చెప్పే అధికారి కానరావడం లేదు. సివిల్ సప్లై శాఖకు, కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులకు సమన్వయం లోపించడంతో ఈ పరిస్థితి నెలకొందని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విలువైన భూములు హాంఫట్

మొదటి పేజీ తరువాయి...

చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు.తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు.తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

## కార్పొరేషన్ పరిధిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జవహర్ నగర్, నవంబర్ 25 (నినాదం):** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చంద్ర రీజియన్ నిర్వాహకులు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పేద ప్రజలే ఎక్కువగా ఉన్నారని వారి ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అందరికీ వైద్యం అందించాలనే సంకల్పంతో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 సి, అపోలో హాస్పిటల్స్ వారి సహకారంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిబిరం బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజలకు బిపి పరీక్ష ,రాండమ్ షుగర్, జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్, దంత వైద్య పరీక్ష ,నేత్ర పరీక్ష, చర్మ , చెవుల వినికిడి పరీక్ష, తదితర పరీక్షలు ఉచితంగానే నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో అపోలో హాస్పిటల్స్ వారు తమ మందుల ఉత్పత్తి స్టాళ్లను ప్రదర్శన అమ్మకం కొరకు ప్రత్యేక రాయతీలతో ప్రజలకు అందుబాటులో ఉన్న ధరలకు మందులు విక్రయిస్తారని తెలిపారు. ఈ క్యాంపు లయన్ టి. ఈ. చంద్ర మోహన్ రీజన్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.

## జీహెచ్ఎంసీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం




**అల్వాల్, నవంబర్ 25 (నినాదం):** జీహెచ్ఎంసీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మల్కాజ్‌గిరి పరిధిలో అత్యవసరంగా పూర్తి చేయాల్సిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, వినాయక్‌నగర్ డివిజన్‌లోని జె.కె. కాలనీలో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి ఆమోదం తెలపాలని కోరుతూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గారికి వినతి పత్రాన్ని వ్యక్తిగతంగా అందజేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం మీడియా పాయింట్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడల భూములను అమ్మకానికి పెట్టిన హెచ్ ఐ ఎల్ టి పి పాలసీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 5 లక్షల కోట్ల విలువ కలిగిన 9,292 ఎకరాల ప్రభుత్వ భూములను అమ్మేస్తూ దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ స్కామ్‌కు తెరలేపిన రేవంత్ రెడ్డి సర్కార్ నియంతృత్వ విధానాలను ఎమ్మెల్యే లు తీవ్రంగా ఖండించారు. ప్రజల ఆస్తులను మాఫియాలకు కొట్టేస్తున్న ఈ అన్యాయాన్ని తాము ఏ విధంగానైనా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## వారసత్వంగా వీఆర్ఏ ఉద్యోగాలు కల్పించాలి

### కడ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**కొడంగల్, నవంబర్, 25(నినాదం):** వయస్సు దాటిన వీఆర్ఏ ల ఉద్యోగం తమ కుటుంబ సభ్యులకు వారసత్వంగా ఇవ్వాలని వీఆర్ ఏ సంఘం నాయకులు మంగళవారం కొడంగల్‌లోని కడ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కడ కార్యాలయం ముట్టడికి యత్నించిన వారిని కొడంగల్ పోలీసులు అడ్డుకున్నారు. సమస్య జటిలం కాకుండా చాకచక్యంతో వ్యవహరించిన పోలీసులు నిరసన కారులతో చర్చించి శాంతియుత వాతావరణంలో కడ కార్యాలయం లో వినతిపత్రం ఇప్పించేందుకూ సహకరించారు. ఏళ్ళతరబడి వీఆర్ ఏ వ్యవస్థలో కొనసాగుతున్న తమకు వయోభారం తర్వాత తమ కుటుంబ సభ్యులకు వారసత్వం గా ఉద్యోగం కల్పించాలని లేఖలో పేర్కొన్నారు.

# శంకుస్థాపనలు ఒకచోట.. నిర్మాణాలు మరోచోటనా?

### కొడంగల్ అభివృద్ధికి చేసిందేమీ లేదు

### కోస్గి రైతు ధర్నాలో నరేందర్ రెడ్డి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఘాటు విమర్శలు

**కొడంగల్, నవంబర్, 25(నినాదం):** శంకుస్థాపన లు ఒకచోట చేసి, నిర్మాణాలు మరోచోటకి తరలించడం సరికాదని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్ ఘాటు విమర్శలు గుప్పించారు. మంగళవారం కోస్గి లో నిర్వహించిన రైతు ధర్నా కు మద్దతుగా వెళ్ళిన నరేందర్ రెడ్డి,కొడంగల్ అభివృద్ధి పై ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాల పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా కొనసాగుతూ రెండేళ్లు గడిచినప్పటికీ కొడంగల్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదనీ,అభివృద్ధి అంతా వాగ్దానాలకే పరిమితమైందనీ, చేసిందేమీలేదని ఎద్దేవా చేశారు. శంకుస్థాపన చేసినచోటనే మెడికల్ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు కట్టించి తీరాలనీ డిమాండ్ చేశారు. కొడంగల్‌లో కట్టాల్సినవి, హకీంపేట్, హకీంపేట్ లో కట్టాల్సినవి కొడంగల్‌లో కట్టడం ఈవిధంగా అక్కడివి ఇక్కడ ఇక్కడివి అక్కడ అంటూ కాలయాపనే తప్పా నిర్మాణాలు కనిపించడం లేదన్నారు. కొడంగల్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ప్రస్తుతం జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో అధిక సంఖ్యలో ప్లలు బిఆరెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించబోతున్నారనీ, దీంతో కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం తప్పదన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,నారాయణ రెడ్డి, కోట్ల యాదగిరి, కోట్ల మైపాల్, మడిగె శ్రీనివాస్, నర్మదా కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ




**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం):** మహీంద్రా విశ్వవిద్యాలయం తన క్యాంపస్‌లో బజాజ్ ఇంజినీరింగ్ స్కిల్స్ ట్రైనింగ్ (బెస్ట్) కేంద్రం ఏర్పాటు చేయడానికి బజాజ్ ఆటో లిమిటెడ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూపై మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ యజులు మేదు?రి, బజాజ్ ఆటో లిమిటెడ్ సీఎస్ఆర్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గుడిపాటి సంతకాలు చేశారు. బజాజ్ ఆటో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రం ఇంజినీరింగ్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాన్ని అందించడంపై దృష్టి పెడుతుంది. ఈ కేంద్రం రెండు ప్రధాన విభాగాల్లో శిక్షణ అందించనుంది. అధునాతన తయారీ (ఇండస్ట్రీ 4.0 & ఐఓటీ), ఫిర్మ్‌వేర్ డెవలప్‌మెంట్ ఈ కేంద్రం అభివృద్ధిలో బజాజ్ ఆటో కీలక పాత్ర పోషించనున్నది. పరిశ్రమల అవసరాలు, విద్యా లోటుపాట్లను దృష్టిలో ఉంచుకుని బెస్ట్ పాఠ్యాంశాన్ని బజాజ్ ఆటోలోని నిపుణులైన ఇంజినీర్లు రూపొందించారు. రెండు టెక్నాలజీ వెర్టికల్స్‌కి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు బజాజ్ ఆటో సీఎస్ఆర్ విభాగం స్పాన్సర్ చేయనుంది. ఇది యువత నైపుణ్యాభివృద్ధి, ఇంజినీరింగ్ విద్య పురోభివృద్ధిపై ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్లర్ డాక్టర్ యజులు మేదురి మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో మారుతున్న అవసరాల దృష్ట్యా భవిష్యత్తు టెక్నాలజీలపై విద్యార్థులకు పరిజ్ఞానం కల్పించడమే మా లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా, పరిశ్రమ భాగస్వాములతో మా అనుసంధానాన్ని మరింత బలపరుస్తున్నామన్నారు. తద్వారా అకడమిక్ లెర్నింగ్ అవసరాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థుల విద్యా అనుభవాన్ని మెరుగుపరచటం మాత్రమే కాకుండా, భారతదేశం గ్లోబల్ టెక్నాలజీ లీడరుగా ఎదగడంలోనూ దేశంలోని నైపుణ్యాన్ని బలోపేతం చేయడంలోనూ మా వంతు పాత్ర పోషించ గలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ కేంద్రం పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఇంటర్న్‌షిప్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాలు అందిస్తూ చివరి సంవత్సరం చదువుతున్న ఇంజినీరింగ్ విద్యార్థులకు సహితం కావలసిన శిక్షణను విస్తరించనుందని ఆయన వివరించారు. అనంతరం బజాజ్ ఆటో లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గుడిపాటి మాట్లాడుతూ తెలంగాణలో మా మొదటి ఎంఓయూ మహీంద్రా విశ్వవిద్యాలయంతో కుదుర్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ కేంద్రం ఇండస్ట్రీ 4.0 స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, ఫిర్మ్‌వేర్ డెవలప్‌మెంట్ పై ప్రధానంగా దృష్టి పెడుతుందన్నారు. పరిశ్రమ ఆధారిత పాఠ్యాంశాలను బీటెక్ కోర్సు లో భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థులు పట్టభద్రులయ్యాక ప్రత్యక్షంగా పరిశ్రమకు సిద్ధంగా ఉంటారన్నారు. కోర్ ఇంజినీరింగ్ రంగాల్లో ఉద్యోగాలు పొందగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకోగలుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## బందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు



**కొడంగల్, నవంబర్, 25(నినాదం):** కేడిపి జేఏసీ నాయకులు కో కన్వీనర్ లు, గంటి సురేష్ కుమార్ , ఎర్రంపల్లి శ్రీనివాస్ , యు.రమేష్ బాబు, మాసాని వెంకటయ్య, పవన్ లాహోటి , లు మాట్లాడుతూ సోమవారం కొడంగల్ లో అక్షయపాత్ర కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొడంగల్ ప్రజలు కెడిపి జెఎసి పిలుపునందుకొని స్వచ్ఛంద బంద్ నిర్వహించి నిరసన సెగ చూపించారని అన్నారు.. మంగళవారం రోజు వారు మాట్లాడుతూ, స్వచ్ఛంద బంద్ కు సహకరించిన కొడంగల్ వ్యాపారస్తులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ స్వచ్ఛంద బంద్ తో కొడంగల్ ప్రజలు అభివృద్ధి ఆశిస్తున్న ఆకాంక్ష ఎంత బలంగా ఉందో రేవంత్ రెడ్డి కి అర్థం కావాలన్నారు.కొడంగల్ ప్రాంతానికి ఇస్తాన్ననటువంటి మెడికల్ కాలేజీలు గురుకులాలు ఇక్కడే నిర్మించకపోతే రాబోవు స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలు కనువిప్పు కలిగేలా నిన్న జరిగిన బందును దృష్టిలో ఉంచుకొని నిర్ణయం మార్చుకోకపోతే కెడిపి జేఏసీ మరో పోరాటానికి సన్నద్ధం కావలసి వస్తుందని ఇప్పటివరకు పాలకపక్షం గాని ప్రతిపక్షంగాని దీనిపై నోరు మెదపకపోవడంలో గల ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. బంద్ చేసిన సముదాయాలను కొంతమంది కాంగ్రెస్ నాయకులు బలవంతంగా బెదిరింపుల గురిచేసి తెరిపించేందుకు ప్రయత్నం చేసిన అది విఫలమయ్యిందని, దుకాణ సముదాయ యజమానులు మా మెడికల్ కాలేజీ వచ్చేదాకా మేము పోరాటం చేస్తూనే ఉంటామని వాదనకు దిగిన కొంతమందితో దురుసు ప్రవర్తన ప్రవర్తించడం, ఆ నాయకుల అవివేకమని అన్నారు.కొడంగల్ ప్రాంత ప్రజలకు ఏమిస్తామన్నారో అవి సమకూర్చకపోతే రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీకి గడ్డుకాలం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ నవాజ్,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో జీహెచ్ఎంసీ అధికారులు విఫలం

### పర్యావరణ ప్రేమికుడు

### కోలా రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం):** పర్యావరణ పరిరక్షణకు కావలసిన చర్యలు చేపట్టడంలో జిహెచ్ఎంసి అధికారులు విఫలమయ్యారని పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా, వినతి పత్రాలు అందజేసిన ప్లాస్టిక్ కవర్లు, ఇస్తరాకులు, ప్లాస్టిక్ గ్లాసుల నివారనకు చేపట్టిన చర్యలు శూన్యమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ సంపూర్ణ నివారణకు జిహెచ్ఎంసి అధికారులు ఫంక్షన్ హాల్స్, హోటల్ యజమానులు, దేవస్థానాలకు నోటీసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ నివారణకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి పరిధిలోని గ్రేటర్ కమిషనర్ కు సహితం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అధికారులందరికీ ప్లాస్టిక్ నివారణ పై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవిస్తూ వినతి పత్రాలు అందజేసిన అవి బుట్ట దాఖలు అయినాయి తప్ప అధికారుల స్పందన ఏమాత్రం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ నివారణ పై అధికారులు నిర్లక్ష్యం వహించడంతో విందులు, సహపంక్తి భోజనాలలో వినియోగించి బయటపడవేసిన ఇస్తరాకుల వలన పశువులకు, భూమాతకు, చెరువులు, కుంటలకు ప్రమాదం సంభవిస్తుంది. వాతావరణ కాలుష్యం వలన ప్రజలకు హాని ఏర్పడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నివారణ చర్యలు ప్రధానమని మీడియాలో వైద్యులు ఎంతగానో ప్రచారం చేస్తున్నారన్నారు. ప్లాస్టిక్ విస్తరాకులలో భోజనం చేయడం వల్ల క్యాన్సర్ వస్తుందని మనం సోషల్ మీడియాలో చూస్తూనే ఉన్నాం, అయినా అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం అన్నారు. ప్లాస్టిక్ నివారణకు నేను స్వతగా ఫ్లెక్సీలు తయారు చేసి స్థానికంగా ఉన్న ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో చర్చించి ఫ్లెక్సీలు తయారు చేసి ఏర్పాటు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఒక మందిరం వాళ్ళు మా దగ్గర ప్లాస్టిక్ ఇస్తరాకులు వాడితే 5000 జరిమానా విధిస్తామని కూడా రాయించడం జరిగింది. ఇకనైనా అధికారులు స్పందించి సంబంధించిన ఆ యొక్క ఇస్తరాకులు వాడేటువంటి వారిపై కఠిన నిర్ణయాలు తీసుకోఅధికారులను కోరావాలని వాళ్లకు నోటీసులు ఇవ్వాలని కోలా రవీందర్ ముదిరాజ్ అధికారులను కోరారు.

## ఆశ వర్కర్లకు చీరల పంపిణీ



**అల్వాల్, నవంబర్ 25 (నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశ వర్కర్లకు ఆశ చీరలు పంపిణీ చేసిన జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకళ. ఆమె ఎన్ సి డి తదితర వైద్య సర్వీసులు రోగుల రికార్డులను పరిశీలించి వైద్యుల విధి నిర్వహణ పరిశీలించారు. క్రమశిక్షణతో, సమయ పాలన తో విధులు నిర్వహించి ప్రజలకు నమ్మకమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రేమ , ఆదిత్య, ,డాక్టర్ అనఘ్, డాక్టర్ శైలజ, ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం దుకాణంపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

**కాప్రా, నవంబర్ 25 (నినాదం) :** చక్రిపురంలోని నివాస ప్రాంతం మరియు ఆలయానికి సమీపంలో ఉన్న మద్యం దుకాణంపై తక్షణ చర్యలు తీసు కోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. చక్రిపురం వెల్ఫేర్ అసోసియేషన్ నివాస ప్రాంతానికి మరియు సమీపంలోని ఆలయా నికి అత్యంత సమీపంలో (సుమారు 100 మీటర్ల పరిధిలో) ఉన్న మద్యం దుకాణం వల్ల స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అని వారు తెలిపారు. ఆ ప్రాంతంలో శాంతి, భద్రత మరియు సామాజిక వాతావరణం తీవ్రంగా దెబ్బతిన్నాయని ముఖ్యంగా సాయంత్రం మరియు రాత్రి సమయంలో మద్యం దుకాణానికి వచ్చే కస్టమర్లు దుకాణం దాని పరిసర రహదారుల వద్దే తిరుగుతూ ఉండటం వల్ల స్థానికులకు అసౌకర్యం కలుగుతోంది. అనుచిత ప్రవర్తన, గోలతో నివాసుల రోజువారీ జీవనశైలిపై ప్రతికూల ప్రభావం పడుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, సినీ నటుడు సూర్య, యాదయ్య, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

### ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, నవంబర్ (నినాదం):** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని డి పి వో వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ, స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాద్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్యేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్ లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖాపరమైన సమస్యలు గాని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ



**కొడంగల్, నవంబర్, 25(నినాదం):** బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ శేరి రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆడపిల్లలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, వంటి అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ఆడపిల్లల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నారని అన్నారు. అందులో భాగంగా స్వదేశీ చేనేత కార్మికులు తయారు చేసిన నాణ్యమైన చీరలు ఆడపిల్లకు కానుకగా ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మల్లికార్జున్,పిఎసి ఎస్ డైరెక్టర్ జయకృష్ణ,ఎంపిడిఓ వెంకన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శోభరాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాములు గౌడ్, రాంరెడ్డి, మల్లికార్జున్, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తోటకూర వజ్రేష్ యాదవ్‌కు అభినందనలు

**కాప్రా, నవంబర్ 25 (నినాదం) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన మేడ్చల్ - మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి.



## పరికిచెరువు, ఆలయ భూములకు సరిహద్దులను నిర్ణయించండి

### హైడ్రా కమిషనర్‌కు వినతి




**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం) :** కుత్బులాపూర్ మండలం గాజులరామారం జోన్ లోని పరికిచెరువు, జగద్గిరిగుట్ట లో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు పరికిచెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. పరికిచెరువు పరిరక్షణ కమిటీ నాయకులు ఉమా మహేష్, సాయి పంతుల, పవన్ ,వంశీ లు హైడ్రా కమిషనర్ గారు రంగనాథ్ ను కలిసి గతంలో పరికిచెరువు, ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా హైడ్రాధికారులు చర్యలు తీసుకున్నారని దానివల్ల భూకబ్జాలు తగ్గిపోయినప్పటికీ, ఒకవేళ సరిహద్దులు నిర్ణయించకపోతే ఏదో ఒక రోజు వాటిని కూడా కబ్జాదారులు అమ్మేసే పరిస్థితి ఏర్పడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. దానివల్ల పేద ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉన్నది కాబట్టి అలాంటి నష్టం జరగకుండా సరిహద్దులను నిర్ణయించి ఫెన్సింగ్ వేయాల్సిందిగా కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి స్థానిక అధికారులకు ఫెన్సింగ్ వెయ్యడానికి చర్యలు చేపట్టాలని అక్కడే ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి

**వికారాబాద్, నవంబర్, 25(నినాదం):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతిపత్రం అందజేశారు. నేడు రాజ్యాంగ దినోత్సవమని అధికారికంగా ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు కృష్ణ, రాంచంద్రర్, తదితరులు పాల్గొన్నారు.



## 932 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ నవంబర్ 25 ( నినాదం):** శంషాబాద్ లో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ . మంగళవారం శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహిళా సంఘాల సంఖ్య: 932 మహిళా స్వయం సహాయక సంఘాలకు పంపిణీ చేసిన మొత్తం రూ. 1,06,29,376/- (రూపాయలు ఒక కోటి ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయలు అందజేశామని ఆయన అన్నారు అన్నారు. మహిళలు తమ ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరచుకోవడానికి, కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలు ఎంతగానో తోడ్పడతాయని ఆయన తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఈ రుణాల తో మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి ఒక గొప్ప అవకాశం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మల్లేష్ ,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, తాసిల్దార్ రవీందర్ దత్తు, ఎంపీడీవో మున్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో వరి కొయ్యలను కాల్చొద్దు

**సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత..**



**జమ్మికుంట, నవంబర్ 25 (నినాదం):** జమ్మికుంట మండలంలోని ధర్మారం మాచనపల్లి గ్రామాలలో వరి కోత అయిన పంట పొలాలలో హుజూరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి సునీత మంగళవారం క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కోతల తర్వాత ఉన్న గడ్డిని కొయ్యలను కాల్చడం వలన భూమిలోని ఆర్గానిక్ కర్బనమ్ తగ్గి పంటకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు నశించి ఎరువులను మొక్క గ్రహించడం తగ్గిపోతుంది అని తెలిపారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 2 బస్తాలను చల్లి వరి కొయ్యలను భూమిలో కలియ దున్నినట్లైతే పంట వ్యర్థాలు త్వరతగతిన మురుగుతాయి అని తెలిపారు. ట్రాక్టర్ ఉన్న రైతులు కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి వద్ద స్ట్రా రోటరీ మల్చర్ ను ఉపయోగించుకొని భూమిలో వరి పంట వ్యర్థాలను కలియదున్న వచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, రాంప్రసాద్, మహేందర్, రైతులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్ ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**రైతుల ఆదాయ భద్రత కోసం పంటల భీమా పథకాన్ని తక్షణం అమలు చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యకులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**



**కరీంనగర్, నవంబర్ 25(నినాదం) :** మంగళవారం రోజున కరీంనగర్లో హోటల్ శ్వేత కన్వెన్షన్ హాల్లో జరిగిన ప్రెస్ మీట్లో, తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, ఆర్ఎల్డీ ప్రధాన డిమాండ్ బీసీలకు 42శాతం చట్టబద్ద రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించడంతో, ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఐక్యతతోనే బహుజన రాజకీయాధికారం సుసాధ్యం అవుతుందని పేర్కొంటూ, యువతను రాజకీయాల్లోకి రాబోయేలా రాష్ట్రీయ లోక్ దళ్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఈ వర్గాలకు అధిక శాతం సీట్లు కేటాయించి, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి కీలక రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, కనీసం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం, 28 లక్షల వృత్తి నైపుణ్య శిక్షణలు పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అయినా, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతుల ఆదాయ భద్రత కోసం పంటల భీమా పథకాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంట నష్టాలకు తగిన పరిహారం అందించాలని కూడా కోరారు. ఈ విలేకరుల సమావేశం లోలియ్యాల కృష్ణ, గౌర బీరప్ప యాదాద్రి-భువనగిరి జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్ దొర, రియాజ్, నరసింహారావు, బుల్లెట్ వెంకన్న కళా బృందం, రాష్ట్ర టీఆర్ఎల్డి నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు

**మహిళా సంఘ సభ్యులకు మంజూరైన కోటి ఇరవై ఆరు లక్షల చెక్కు అందజేసిన**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే**




**కరీంనగర్, నవంబర్ 25(నినాదం) :** మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఏంపిడివో కార్యాలయంలో కరీంనగర్ నియోజక వర్గంలోని మహిళా సంఘ సభ్యులకు మంజూరైన వడ్డీలేని ఋణం ఒక కోటి ఇరువై ఆరు లక్షల చెక్కును సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని వడ్డీలేని ఋణాలు మంజూరు చేసి ఆదుకుంటుందని ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని, మహిళా సంఘాల తరపున ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరుగుతుందని ఈ విధంగా అనేక రకాలుగా మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ లో కరీంనగర్ జిల్లాను రాష్ట్రంలోనే ముందుండేలా కృషి చేస్తున్నామని ఈ రుణాలు సక్రమంగా వినియోగించి మహిళలు ఆర్థికంగా ఎదిగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో మహేశ్వర్, డిపిఎం తిరుపతి,ఎంపిడివో సంజీవ రావు,ఏపిఎంలు,సిసి లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, నవంబర్ 25(నినాదం) :** మంగళవారం ఆదర్శనగర్ శివాల యం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిక అయిన వైద్యుల అంజన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు,ఈ సందర్భం గా శివాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య,కమిటీ సభ్యులు అంజన్ కుమార్ ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. నగర అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారంపై ఆయన తీసుకుంటున్న కృషిని ప్రసంశిస్తూ పలువురు మాట్లాడారు. భవిష్యత్తులో అంజన్ కుమార్ మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి మ్యూజిక్ పోటీల్లో పారమిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, నవంబర్ 25(నినాదం) :** మహారాష్ట్ర శంభాజీనగర్ లోని స్టెప్పింగ్ స్టోన్ విద్యాసంస్థ ల ఆధ్వర్యంలో జరిగిన ఫాజిల్ అబ్బాస్ ఫెస్టివల్ 2025-26 జాతీయ స్థాయి పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల కు చెందిన రాక్ బ్యాండ్ బృందం. క్లాష్ ఆఫ్ కోర్డ్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ ని కనబరిచి జాతీయస్థాయిలో రెండవ బహుమతి గెల్చుకున్నారని డైరెక్టర్ హన్మంత రావు తెలిపారు. ఈ పోటీలలో 7 వ తరగతి కి చెందిన శ్రేయాన్ష్ కార్తికేయ , కె. చరణ్ , 8 వ తరగతికి చెందిన సోనాక్షి, 9 వ తరగతికి చెందిన యస్. శ్రీ సాన్విక , కె. శ్రీ వికాస్, కె. వైష్ణవి, కె. తనీష్ , బి. శాశ్విత లు క్లాష్ ఆఫ్ కోర్డ్స్ బృంద విభాగం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవ బహుమతి పొందారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి లో బహుమతి పొందిన విద్యార్థులను, సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్ లను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వియయం. ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

# అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా థాంక్స్ గివింగ్ మహోత్సవం




**కరీంనగర్, నవంబర్ 25(నినాదం) :** విద్యార్థులకు నైతిక విలువలను నేర్పడం చాలా విశిష్టమైనదని, నైతిక విలువలు నేర్పడం ద్వారా వారికి ఈ సమాజంలో పలు అంశాల పట్ల నిర్ణయం తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ట్ ఏర్పాటు చేసినటువంటి థాంక్స్ గివింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలను నైతికంగా బోధించాలని ఏం చేయాలి - ఏం చేయవద్దు అని విషయాలను మనకు చాలా జాగ్రత్తగా సంక్షిప్తంగా తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. నేటి కాలంలో చాలామంది విద్యార్థులు అనేక వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అద్భుతమైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులు చక్కగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, వారి నుండి ప్రేరణ పొంది వారి యొక్క విధులను హక్కులను చాలా చక్కగా నిర్వర్తించడమే కాకుండా అభివృద్ధి వైపు పయనించి ఇతరులకు దీటుగా ఎదగాలని చెప్పారు. పుస్తకం పఠనం ద్వారా విద్యార్థులకు అనేక లాభాలతో పాటు జ్ఞాపక శక్తి సైతం పెరుగుతుందని గుర్తు చేస్తూ విద్యార్థులు ఎటువంటి ఆటంకం లేకుండా చదువులోని విషయాలను చాలా చక్కగా ప్రయోగాత్మకంగా నేర్చుకొని ఎదుగుదలకు సహకరిస్తున్నటువంటి వారందరికీ కృతజ్ఞతలు తెలియపరచాలని చెప్పారు. ప్రధానంగా పాఠశాలలో ఉపాధ్యాయులకు యజమాన్యానికి ఇంటిలో తల్లిదండ్రులకు సోదరులకు పరిసరాలలో కార్మికులకు సమాజంలో సాయం చేసే వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయాలని, కృతజ్ఞతలు తెలియజేయడం ద్వారా బంధుత్వంతో పాటు ఆప్యాయత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు వేడుకలలో భాగంగా ప్రాంగణంలో అద్భుతంగా వివిధ అంశాలను ప్రదర్శించి కృతజ్ఞత భావం యొక్క ప్రాముఖ్యతను రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు అంశాలు తెలిపినటువంటి విషయాలను ఆసక్తిని పెంచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మై భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్

**భారీగా పాల్గొన్న విద్యార్థులు నాయకులు**

**జెండా ఊపి ప్రారంభించిన ఏసీపీ మాధవి**





**జమ్మికుంట నవంబర్ 25 (నినాదం):** జమ్మికుంట పట్టణం లో మై భారత్ ఆధ్వర్యం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినం సందర్భం గా యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా మై భారత్ ఆధ్వర్యంలో కేంద్ర ఆదేశాల మేరకు స్థానిక బిజెపి నేతలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హుజరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి హాజరయ్యారు. అనంతరం ఎసిపి మాధవి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.మై భారత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కలశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు యూనిటీ మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో భారీ సంఖ్యలో విద్యార్థులు, పోలీసులు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ ఏసిపి మాధవి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను నేరవేర్చాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను నేరవేర్చాలని విచ్ఛిన్నమైన కుటుంబాలను ఉమ్మడి కుటుంబాలుగా మార్చి మన కుటుంబాల నుండే యూనిటీ తీసుకురావాలనీ ఏ సి పి మాధవి అన్నారు. అందరూ ఐక్యం గా ఉండడమే వల్లభాయ్ పటేల్ నినాదం, అందుకే స్టీల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు తెచ్చుకున్నారని వక్తలు కొనియాడారు. జాతీయ జెండాలతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలగాని రాజు మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జీడిమల్లేష్ పసునూటి గణేష్ కొమ్ము అశోక్ పిజెఆర్ కంకణాల రామారెడ్డి గర్రెపల్లి నిరూప రాణి ఠాగూర్ రాకేష్ ఠాగూర్ రాజేష్ దొంతర వేన రమేష్ యాదవ్ ఇటికల స్వరూప తోపాటు పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ డైరీ నిర్వాహకుడు మృతి

**ఘన నివాళులర్పించిన మార్కెటింగ్ సిబ్బంది**



**జమ్మికుంట, నవంబర్ 25 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో ముల్కనూర్ డైరీ కేంద్రాన్ని నిర్వహిస్తున్న అయితు రమేష్ గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ నివాసి అయిన రమేష్ పట్టణంలో ముల్కనూరు డైరీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ముల్కనూరు డైరీ మార్కెటింగ్ విభాగం సిబ్బంది ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సీనియర్ ఏజెంట్ గా మాకు సేవలు అందిస్తున్న రమేష్ ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ చీఫ్ రుద్రప్రసాద్ మేనేజర్స్ మాధవరెడ్డి అశోక్ విగ్నేష్ రెడ్డి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**హుస్నాబాద్ అక్కన్నపేట, నవంబర్ 25 నినాదం :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పంగ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గొర్ల స్వప్న శ్రీనివాస్, బీసీ సెల్ కార్యదర్శి దామెర సదయ్య, నాయకులు మెడబోయిన సారయ్య, జంపరాజ్, ఆగయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉల్లి మహేష్, గొర్ల రమేష్, సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసుదేవ హాస్పిటల్, అలయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**కరీంనగర్, నవంబర్ 25(నినాదం):** వాసుదేవ హాస్పిటల్, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా ఇల్లంతకుంట స్థానిక వైశ్య భవన్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వారి స్టాఫ్ తో హాజరై వచ్చిన రోగులకు ఉచిత షుగర్, బిపి పరీక్షలు చేసి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. అవసరమైన వారికి మందులు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 150 మంది రోగులను పరీక్షించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో షుగర్, బ్లడ్ ప్రెషర్లు మనుషులలో నివురు కప్పిన నిప్పులా ఉంటున్నాయని, 40 వయసు దాటిన వారందరూ ప్రతి సంవత్సరానికి ఒకసారి షుగర్, బీపీ పరీక్షలు పరీక్షించుకోవాలని తద్వారా భవిష్యత్తులో వారికి ఎదురయ్యే ముప్పును నివారించుకున్న వారవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఇల్లంతకుంటలో ఒక మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అట్లే అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇల్లంతకుంట సభ్యులను లైఫ్ మెంబర్షిప్ తీసుకోవాలని అలాగే శాశ్వత ప్రాజెక్టుల రూపకల్పనచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137 లీడర్స్, ఇల్లంతకుంట అలయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అల్లాడి ఆనంద్ కుమార్, క్లబ్ సభ్యులు ముఖ్య భూమిక వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సబ్ ఇన్స్పెక్టర్ అశోక్, అల్లాడి ఆనంద్ కుమార్, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్వైజర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, కొంజెర్ల మహేష్, డాక్టర్ సాయి మేఘన, వర్ష, మామిడి రాజు, కార్తీక్, నిఖిల్, శివ, అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కరీంనగర్జిల్లా లీడర్స్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, శ్యామ్, విద్యాసాగర్ రెడ్డి, ప్రసాద్, నాజియా, రేణుక, వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది శేఖర్, మోహన్, అభి , అనుపమ, మాళవిక, అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇల్లంతకుంట సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలు

**ఆడబిడ్డలకు ప్రజా ప్రభుత్వం సారే**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్**



**కరీంనగర్, నవంబర్ 25(నినాదం) :** ప్రజా ప్రభుత్వానికి మహిళా లోకం నీరాజనాలు మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం మంగళవారం రోజున కమాన్పూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ మహిళా స్వశక్తి సంఘాలకు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.మహిళా సంఘ సభ్యులకు, ఆడబిడ్డలందరికీ ప్రభుత్వం తరపున చీరలు ఇస్తున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ , అసెంబ్లీ అధ్యక్షులు పంజాల కృపాసాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్, మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ సిరిపురం లావణ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుస ప్రశాంత్, సిఏ సరల , గ్రూప్ లీడర్లు స్వరూప ,రజిత, శోభ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడాని కే స్నేహిత కార్యక్రమం

**డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ**

**గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై విద్యార్థులకు అవగాహన**




**జమ్మికుంట, నవంబర్ 25 (నినాదం) :** కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం పేజ్ 2 కార్యక్రమం మంగళవారం జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని,విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించు కోవాలని,మంచి స్పర్శ చెడు స్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మంచి స్నేహితులను కలిగి ఉండాలని,ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని చెప్పారు.ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల భద్రత అంటే కేవలం పోలీస్,ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం,సమాజం విద్యా వ్యవస్థ,సమానంగా బాధ్యత వహించాలని ,ఎవరైనా బాలికలను వేధించిన,అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వరుణ,మండల విద్యాధికారి హేమలత, సిడిపిఓ సుగుణ,స్పెషల్ ఆఫీసర్ సుప్రియ,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి అపూర్వ, మహిళా కానిస్టేబుల్ సోనీ,ఏఎన్ఎం రమాదేవి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలే దుర్గ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లక్ష్యం

**ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్**

**పడాల కిరణ్ కుమార్ గౌడ్**

**ఘనంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు..**



**జమ్మికుంట, నవంబర్ 25 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దిగ్విజయంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఏడాది క్రితం ప్రారంభించిన దుర్గ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పేదలకు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నది అని అన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని జమ్మికుంటలో అందిస్తూ ఎంతో మంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. మొదటి వార్షికోత్సవం పురస్కరించుకొని నవంబర్ 27వ తేదీ నుండి జనవరి ఆరో తేదీ వరకు ఉచితంగా ఓపి చూసున్నామని ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అంబులెన్స్ సౌకర్యంతో పాటు ల్యాబ్ ఎక్స్రే మిషన్లు అందుబాటులో ఉన్నాయని కిమ్స్ ఆస్పత్రిలో వైద్య సేవలు అందించి అపార అనుభవం కలిగిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తరుణ్ సింగ్, ప్రముఖ ఊపిరితిత్తుల నిపుణురాలు ఎన్ విజేత రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో దుర్గ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం అని కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

# మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



డోర్నకల్ /మరిపెడ నవంబర్ 25(నినాదం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం యలమంచిలి తండా గ్రామపంచాయతీలో మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వివో ఏ భద్రు నాయక్ అన్నారు. మంగళవారం యలమంచిలి తండా గ్రామపంచాయతీ నందు చైతన్య వివో ఏ ఇందిరా కాంతి మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివో ఏ బద్రు నాయక్ ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల ను మంజూరు చేస్తుందన్నారు. వరి కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ నుండి కాకుండా ఐకెపీ ఆధ్వర్యంలో మహిళ సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీరల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిపెడ మండలం ఎలమంచిలి తండా గ్రామపంచాయతీకి చెందిన మహిళ లబ్ధిదారులకు బద్రు నాయక్ చేతులమీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు భూక్య లక్ష్మి,కార్యదర్శి బానోతు పద్మ, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వనపర్తి డీఎస్ఓ

**నచ్చినవారికి ఒక రూల్.. నచ్చకపోతే మరో రూల్**

**కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయని జిల్లా అధికారి**

**అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం**

**బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం):** జిల్లాలో సివిల్ సప్లయ్ అధికారి ఆగడాలు శృతిమించుతున్నాయని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్ పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ రకరకాల కారణాలతో డిఎస్ఓపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లాలోని అనేకమంది అవినీతి అధికారులపై బీసీ పొలిటికల్ జెఏసి ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకున్న కలెక్టర్ డీఎస్ఓపై మాత్రం ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో తెలియడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. వరి ధాన్యానికి సంబంధించి గతంలో కూడా అనేక నిజాలు వెలుగు చూశాయని, ధాన్యం అట్టడుగులో ఉండడం, బకాయిలు అధికంగా ఉండడం వంటి కారణాలతో సివిల్ సప్లయ్ శాఖ జిల్లాలో పూర్తిగా భ్రష్టుపట్టే పరిస్థితి నెలకొందన్నారు. 2022-23 రబీకి సంబంధించి రూ. 436 కోట్ల విలువగల యాక్షన్ ప్యాడి జిల్లాలో ఉందని, అనేకమంది డిడిలు కట్టడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కేబినెట్ సబ్ కమిటీ ధర నిర్ణయించకపోవడంతో డీడీలు కట్టడం లేదన్నారు. అదేవిధంగా పావని రైస్ మిల్ యజమానితో దాదాపు రూ. కోటి 24 లక్షల విలువగల యాక్షన్ ప్యాడి ఉందనే నెపంతో అతనిపై కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆ వ్యక్తి రూ. 62 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేసి చెక్కులు కూడా సివిల్ సప్లయ్ అధికారులకు ఇవ్వడం జరిగిందని, ధర నిర్ణయించిన తర్వాత మిగిలిన అమౌంట్ కూడా కట్టడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిపై కేసులు పెట్టడానికి కారణం ఏంటో చెప్పాలన్నారు. అధికారుల ఉద్దేశం రికవరీ చేయడమా? లేక రికవరీ చేయకుండా అక్రమ కేసులు పెట్టడమా? అని ప్రశ్నించారు. జిల్లాలో రూ. 436 కోట్లు బకాయి ఉన్న వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదో డిఎస్ఓ సమాధానం చెప్పాలన్నారు. బీసీ పొలిటికల్ జెఏసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్,ధర్మేంద్ర సాగర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు రూ.3.12 కోట్ల వడ్డీ లేని రుణాలు**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం):** ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాకుండా అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళలకే ఇచ్చి మహిళలకు పెద్దపీట వేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఇందిరమ్మ పాలనలో మహిళలు ఆర్థిక సాధికారత సాధించడమే కాకుండా వారి కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. మంగళవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని పెబ్బేరు మండల కేంద్రంలోని వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంపై పెట్టడం జరిగిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ. 500 కే సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచడం, అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్లరేషన్ కార్డు, రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతోందన్నారు. రైతులకు రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకే ఇవ్వడం జరిగిందని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, వడ్ల కొనుగోలు కేంద్రాలు మహిళలకే అప్పగించడం, ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరున మంజూరు చేయడం, పెట్రోల్ పంపు, ఆర్టీసీ బస్సులకు యజమానులు చేయడం, సోలార్ యూనిట్, మహిళా క్యాంటీన్లు తదితర అన్ని రంగాల్లో మహిళలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నేడు మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా వారి కుటుంబాలు, తద్వారా గ్రా మాలు బాగుపడుతున్నాయని వివరించారు. ప్రతి నియోజకవరా నికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, తద్వారా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం లేదని చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీర ఇవ్వడం జరుగుతుందని, ఇది మహిళా సంఘాల సభ్యుల ఆత్మగౌరవం ఇనుమడింప జేస్తుందని పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలోని మహిళా సంఘాలకు రూ. 3.12 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని, అందులో వనపర్తి నియోజకవర్గానికి రూ. 1,24,95,000 లు మహిళల ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. .పెబ్బేరు మండలంలో ప్రభుత్వ బాలి కల పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రూ. 3.00 కోట్ల నిధులతో నిర్మించిన వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ఎంపిక చేసినవి నాణ్యమైన చీరలు ఇందిరా మహిళా శక్తి చీరగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘంలో చేరడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని, ప్రస్తుతం మహిళా సంఘాల్లో లేని వాళ్ళని సైతం సంఘంలో చేర్చుకోవాలని సూచించారు.

# మహిళలకు ఇందిర మహిళ చీరలు, వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మహబూబాబాద్, నవంబర్25(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం డోర్నకల్ నియోజకవర్గం లోని కురవి మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో లిప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్‌లి పాల్గొన్నారు. అనంతరం వడ్డీ లేని రుణాలు 48 కోట్ల 89 లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంపెల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చింతపల్లి మరియు కందికొండ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలు అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారి వర్గాలకు సూచించారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, బస్తాలు, గోడౌన్ సౌకర్యాలు లాంటి అంశాలు పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ వెంకటేశ్వర్లు, కురవి,సిరోలు తహసిల్దార్ పున్నం చందర్, విజయ, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు
# పంపిణీ చేసిన కలెక్టర్



**మహబూబాబాద్ నవంబర్ 25(నినాదం):** మంగళవారంరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ పట్టణంలోని గిరిజన భవన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఎహెచ్ఓ మరియన్న, మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప, కవిత, ట్రేని డిప్యూటీ కలెక్టర్ ఐతు నితీష్ కుమార్, స్థానిక తహసీల్దార్ రాజేశ్వరరావు, రఘుపతి రెడ్డి, స్వయం సహాయక సంఘాలకు మహిళా సభ్యులుతదితరులు పాల్గొన్నారు. అనంతరం వడ్డీ లేని రుణాలు 2 కోట్ల 70 లక్షల 195 రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు పార్లమెంట్‌లో ఆమోదించాలని బీసీ సంఘాల డిమాండ్



**మల్హర్ నవంబర్ 25 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం తాడిచెర్ల లో బీసీ సంఘం జేఏసీ నాయకుడు జక్కం రాజేందర్ ఆధ్వరంలో బిసి కుల సంఘాల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 % రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్స్, అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలి బీసీ కులాలకు రాజ్యాధికారం రావాలి త్వరలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం తెలియజేస్తాం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి పార్లమెంట్ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ఎంపీల మద్దతు తీసుకొని పార్లమెంట్లో బిల్లు ఆమోదించాలి బీసీ బిల్లుకు మద్దతు తెలుపని రాజకీయ పార్టీలు బిసి ద్రోహులుగా మిగిలిపోతారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసిసంఘం నాయకులు చిగిరి మధు, దశరథి, అరవింద్, జాలిగాపు మధు, ఆకుల రమేష్,స్వామి,విక్కీ, వివేక్, చొప్పరి చిన్న ఓదెలు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**మహదేవపూర్ నవంబర్ 25,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బెగ్లూరులో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆదేశాల మేరకు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కట్కం అశోక్, మాజీ ఎంపీపీ రాణి భాయి, ఓబిసి మండల అధ్యక్షుడు పోలు మొండయ్య, బుర్రి శివరాజ్, బెగ్లూర్ గ్రామ సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కురవి ఆశ్రమ పాఠశాలలో దారుణ పరిస్థితులు

**ప్రభుత్వానికి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ అల్టిమేటం**



**మహబూబాబాద్ నవంబర్ 25 (నినాదం):** మంగళవారం జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రం వీరభద్ర స్వామి పుణ్యక్షేత్రం సమీపంలో ఉన్న కురవి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అనుభవిస్తున్న దయనీయ పరిస్థి తులు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కనీస వసతులు కూడా లేని ఈ పాఠశాలలో, విద్యార్థులు తమ ప్రాథమిక అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకే గదిలో చదువు, నిద్ర, భోజనం. పాఠ శాలలో భవనాల కొరత కారణంగా అత్యంత దారుణమైన పరిస్థితి నెలకొంది. విద్యార్థులు దాదాపు అన్ని కార్యకలాపాలను ఒకే గదిలోనే కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. వారు చదువుకోవడం (క్లాస్ రూమ్), రాత్రి పడుకోవడం (డామెటరీ), మరియు ఆహారం తినడం (డైనింగ్ హాల్) అన్నీ ఒకే పరిమిత ప్రదేశంలో జరుగుతున్నాయి. ఇది విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు ఏకాగ్రతపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ దారుణ పరిస్థితులను జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో కన్నెర చేశారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన ఒక పుణ్య క్షేత్రం పక్కన ఉన్న విద్యా సంస్థలో విద్యార్థులు ఇంతటి అవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు. లి"ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడమే. లి కనీసం ప్రాథమిక వసతులు కల్పించలేని ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఎలా నడుపుతుంది? తక్షణమే ఈ అవస్థలకు ముగింపు పలకాలి," అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. డాక్టర్ వివేక్ ఈ సందర్భంగా ప్రభుత్వానికి గట్టి డిమాండను వినిపించారు. విద్యార్థుల కోసం తక్షణమే నూతన భవనాన్ని ఏర్పాటు చేసి, వారికి మెరుగైన విద్యా వాతా వరణం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే, విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ, తమ డిమాండ్లు నెరవేరే వరకు తాను ఆమరణ దీక్షకు దిగుతానని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ హెచ్చరిక స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది, మరియు ఈ విషయంపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందోనని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సహాయ కార్యదర్శి శాంతి కుమార్, రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్,జిల్లా ఇంచార్జి శ్రీకాంత్,కోర్ కమిటీ సభ్యులు దేవేందర్,ఎర్ర దిలీప్, రమేష్,జవహర్, కిరణ్, మల్లం వంశీ కృష్ణ,రాజేందర్,డాక్టర్ వివేక్ టీమ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నిరాశ్రయులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మిర్యాలగూడ నవంబర్ 25 (నినాదం ):** నిరాశ్రయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన జిల్లా కలెక్టర్ ఇలా తీపాఠీ . మంగళవారం స మిర్యాలగూడ కేంద్రంలో ప్రకాష్ నగర్ లోని నిరాశ్రయుల విశ్రాంతిభవనం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆశ్రమంలో ని సైదిరెడ్డి అనే వ్యక్తితో జిల్లా కలెక్టర్ అతని యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీరు ఎక్కడి నుంచి వచ్చారు? మీది ఏ ఊరు ?ఎన్ని రోజుల నుంచి ఇక్కడ ఉంటున్నారు? అని అడిగారు .తనది గుర్రప్ప గూడెం అని, నెల రోజుల నుంచి ఇక్కడ ఉంటున్నానని చెప్పారు. మాట్లాడుతూ నిరాశ్రయుల భవనాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని,విశ్రాంతి గదిలో శుచిత భోజనం, ఆరోగ్య పరీక్షలు సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ , ఆర్ఐ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో సమస్యల పరిష్కారం
**-గంధం పాండును అభినందిస్తున్న ప్రజలు**



**కోదాడ( నినాదం):** కోదాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దారిపై కొట్టుకుపోయిన మట్టి కారణంగా ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను గమనించిన కాంగ్రెస్ నాయకులు గంధం పాండు వెంటనే స్పందించారు. ఆయన తన సొంత ఖర్చులతో మట్టిని తొలించి, జేసీబీ సాయంతో రహదారిని చదును చేయించారు. అంతేగాక, పూర్తిగా పూడిపోయిన డ్రైనేజీ వలన దోమలు, అంటువ్యాధులు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారనే స్థానికుల విన్నపంతో, డ్రైనేజీ పూడికను కూడా సొంతంగా తీయించి ఉపశమనం కల్పించారు. గతంలోనూ అదే ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం, విద్యుత్ స్తంభాలు వేయించి ప్రజల ఇబ్బందులను తీర్చినట్లు గుర్తు చేశారు. 34వ వార్డు ప్రజలకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా తాను ముందుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వారి వెంట పల్లపు కృష్ణమూర్తి, గుంజా సతీష్, జమ్ముల తిరపయ్య, పల్లపు గురు స్వామి, పల్లపు శ్రీను, శంకర్, తురక అంతయ్య, పల్లపు ఏసు, ప్రతాప్, పద్మ పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాల్లో రాణించాలి



**మిర్యాలగూడ నవంబర్ 25 (నినాదం )** మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. మంగళ వారం మిర్యాల గూడ నియోజకవర్గంలోని , పోరెడ్డి గూడెం అన్నపురెడ్డిగూడేం, గూడూరు గ్రామాల్లో లో జిల్లా కలెక్టర్ ఈల త్రిపాఠి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసాన్ని అందిస్తోందని కలెక్టర్ అన్నారు. తక్కువ సమయంలో ఇల్లు నిర్మించుకోవడం చాలా గొప్ప విషయమని,, జూన్ లో వర్షాలు వచ్చినా త్వరగా ఇండ్లు నిర్మించుకొని లబ్ధి పొందడం నూతన గృహప్రవేశాలు చేసిన కుటుంబాలను అభినందించారు. మహిళలు మహిళ శక్తిగా ఎదగాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని,మహిళలకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు,బస్సుల నిర్వహణ, బ్యాంక్ లింకేజీ రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు .మహిళలు ఒకేపనికి పరిమితం కాకుండా, అని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళల పేరు మీదనే కళ్యాణ లక్ష్మి, ఇందిర మహిళా శక్తి చీరల వంటి పథకాలు అందిస్తుందన్నదని తెలిపారు. ఇల్లు ఒక కుటుంబానికి భద్రత, మహిళకు గౌరవమని,వారు ఇష్టపడేది చీరలు ఇల్లు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేందుకు ఉచిత బస్సు ప్రయాణం తోపాటు, వడ్డీ లేని రుణాలు ,ఇందిరా మహిళ శక్తి చీరలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు రూ. 5 లక్షల తో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నదని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జీవశాస్త్ర ఉపాధ్యాయులకు లాబోరేటరీ శిక్షణ



**మహదేవపూర్ నవంబర్ 25,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్, అప్పర్ ప్రైమరీ , మోడల్, కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులకు మహాదేవపూర్ స్కూల్ కాంప్లెక్స్ లో లాబోరేటరీ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రయోగాలు నిర్వహించడం, ప్రయోగ దీపికలు ఉపయోగించడం, రికార్డు చేయడం, న్యాస్ ఫలితాలు, బెస్ట్ ప్రాక్టీసెస్ ఇది స్కూల్ తదితర అంశాలపై జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ రెడ్డి, కుర్రి శ్రీనివాసులు ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రకాష్ బాబు తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికలాంగత్వం శరీరానికి మనసుకు కాదు
**-జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం) :** వికలాంగత్వం శరీరానికి మనసుకు కాదని మీరు ఉత్సాహంగా ఆటల్లో పాల్గొని విజయం సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము డిసెంబర్ 3,2025 సందర్భంగా మంగళవారం మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కే.సుధారాణి అధ్యక్షతన జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో ఆవరణలో నిర్వహించిన పాటల పోటీలకు ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయిలో ఆడించడం జరుగుతుందనీ, వాళ్లకు కావాల్సిన ట్రైనింగ్ కూడా రాష్ట్రస్థాయి నుంచి ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు, జిల్లా సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్స్, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## పల్లె దవాఖాన,అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ



**చింతపల్లి, నవంబర్ 25 (నినాదం)** మండలంలోని వి.టి నగర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పుట్ల శ్రీనివాస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలోని పల్లె దవాఖాన తో పాటు అంగన్వాడి కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ,సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కేశ రవి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశీకృష్ణ ,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదల అందరికీ ఇండ్లు కట్టిస్తాం

**-ఎమ్మెల్యే బాలు నాయక్**



**నల్గొండ ప్రతినిధి నవంబర్ 25( నినాదం):** రాబోయే 3 సంవత్స రాలలో దేవరకొండ నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలకు పదివేల ఇండ్లు నిర్మించి ఇస్తామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళ వారం దేవరకొండ నియోజక వర్గ కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయంలో నేరేడుగొమ్ము, చందంపేట, చింతపల్లి మండలాలకు చెందిన 5 గ్రామాల లోని 115 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నదని తెలిపారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇండ్లు రాని లబ్ధిదారులకు లాటరీ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేయడం జరిగిందని, ఇల్లు రాకుండా మిగిలిపోయిన వారు నిరాశ పడవద్దని, అనంతరం వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. దేవరకొండ పట్టణంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సరైన వసతులు లేని కారణంగా లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగుతాయని ,మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన బడ్జెట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల కాలనీలకు అవసరమైన సిసి రోడ్లు, మురుగు కాల్వలను పెండింగ్ లేకుండా మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని, ఇందుకుగాను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు అంచనాలను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు చాలా బాగున్నాయని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు ఇవ్వలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తున్నదని, ఇందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం 3500 చొప్పున రాబోయే మూడేళ్లలో పదివేల ఇల్లు కట్టించి ఇస్తామని అన్నారు. ఇండ్లు అసంపూర్తిగా ఉన్న గ్రామాలలో ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పట్టాలు పంపిణీ చేస్తున్న 5 కాలనీలకు సంబంధించి మౌలిక సదుపాయాలకు అంచనాలు సమర్పించాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఎస్పీ శ్రీనివాసరావు, సంబంధిత మండలాల తహసిల్దారులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్ లు ,అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినులకు గీజర్ సౌకర్యం

-ప్రాజెక్టు రెస్యూ ఫౌండేషన్ ఔదార్యం



**మంథని, నవంబర్ 26 (నినాదం):** మంథని గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినిలకు చలికాలం దృష్ట్యా గీజర్ సౌకర్యం కల్పించి ప్రాజెక్టు రెస్యూ ఫౌండేషన్ ఇండియా ఔదార్యం చాటుకున్నారు. మంగళవారం అమ్మ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గిరిజన గురుకుల ఆశ్రమ కళాశాల ఉపాధ్యాయులకు గీజర్ అందజేశారు. ఇటీవల అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు గిరిజన ఆశ్రమ కళాశాలలో నిర్వహించగా విద్యార్థినిలు గీజర్ లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రాజెక్టు రెస్యూ ఫౌండేషన్ ఇండియా డాక్టర్ డాక్టర్ మాథ్యూ డేనియల్ దృష్టికి తీసుకురావడంతో విద్యార్థుల సౌకర్యార్థం గీజర్ మంజూరు చేసి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అనిల్ ఆనంద్ కుమార్, గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ అరుణ, లెక్చరర్స్ శ్రీలత, రజిత, విశ్వశాంతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతే ముఖ్యం

-వెల్నెస్ ట్రైనర్ అంజని



**మంథని నవంబర్ 25 (నినాదం):** మనిషి జీవితంలో మానసిక ప్రశాంతతే అన్నింటికంటే ముఖ్యమైనది వెల్నెస్ ట్రైనర్, మంథని అగ్రికల్చర్ ఏఓ అంజని అన్నారు. మంగళవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి సమాజంలో యువత తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. తమ జీవితంలో తీసుకునే నిర్ణయాల్లో విర్లైదే గందరగోళంతోనే ఇలాంటి పరిస్థితి ఉంటుందన్నారు. ఎప్పుడైతే మానసికంగా ప్రశాంతత అలవాటు అవుతుందో అప్పుడు తాము తీసుకున్న నిర్ణయాలపై ఓ అంచనా ఉంటుందన్నారు. ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు ఇబ్బందులకు దారి తీస్తాయన్నారు తల్లిదండ్రులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారిని ఇబ్బందులకు గురి చేసే విధంగా ప్రవర్తించవద్దన్నారు. నిత్యం సాధన ద్వారా మనసును అదుపులో ఉంచే విధంగా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఎంత పెద్ద సమస్యనైనా వెల్నెస్ ట్రీట్మెంట్ ద్వారా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. కృతజ్ఞత అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తమకు సహకరించిన ప్రతి ఒక్కరి పట్ల అదే భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ సలీం, స్టూడెంట్ కౌన్సిలర్ ఎల్ ఆర్ కే రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

-రిటైర్డ్ ప్రిన్సిపల్ అంబరీష్



**మంథని నవంబర్ 25 (నినాదం):** నేటి ఆధునిక కాలంలో సాంకేతిక విద్యను ప్రతి ఒక్కరూ అందిపుచ్చు కోవాలని రిటైర్డ్ ప్రిన్సి పాల్ అంబరీష్ అన్నారు. మంగళవారం మంథని లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దాతలు అందజేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కళాశాలలోనే ప్రిన్సిపల్ గా పనిచేసి పదవి విరమణ పొందానని,తాను చిట్టచివరిసారిగా పనిచేసిన కళాశాలకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో దాతలను సంప్రదించగా పది కంప్యూటర్లను అందజేశారన్నారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో దూసుకెళ్లాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ తన గురువు గారైన అంబరీష్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన కంప్యూటర్లను అందించడంలో కీలక భూమిక పోషించారన్నారు. తమ కళాశాలకు కంప్యూటర్లు అందజేసిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీరామబట్ల అనిరుద్,. వ్యాపారవేత్త వడివేల్ సేవాచి, టెక్నికల్ ఇంజనీర్ ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు చీర అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం):** జిల్లాలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వడ్డెపల్లి గార్డెన్ లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తారావు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మహిళకు చీర అందించే లక్ష్యంతో లక్ష 11 వేల చీరలు పంపిణీకి సిద్ధమైనట్లు తెలిపారు. రెండు రోజుల్లో చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మహిళా శక్తి ఎంతో గొప్పదని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక ఎదుగుదల కోసం పెట్రోల్ బంకు, ఆర్టీసీ బస్సు, క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు, వడ్డీ లేని రుణాలు లాంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో నిర్ణయాధికారం ఉండే మహిళలను సిద్ధం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మూడు విడతల్లో ఆరు కోట్ల రూపాయలు వడ్డీ లేని బ్యాంకు రుణాలు మంజూరు చేయగా, మూడో విడతలో రెండు కోట్ల 70 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాల తిరిగి చెల్లించి ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లాలో 98 శాతం తిరిగి చెల్లింపు జరగడమే దీనికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు వృధా చేయకుండా ఉపయోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో 16 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలను కూడా చేర్చుకోవడానికి తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ తో పాటు, రెండు కోట్ల 70 లక్షల విలువ గల వడ్డీ లేని రుణాలు చెక్కు, 26 కోట్ల 53 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, గౌరవాధ్యక్షురాలు శ్రీదేవి, డిపిఎం యాదగిరి, ఇతర సిబ్బంది, లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో షి టీం అవగాహన సదస్సు




**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 25 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ కాలనీ లోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయి ల జోలికి వెళ్తే ఎలాంటి చెర్యలు తీసుకుం టారని తెలిపారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు ,విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో గాయత్రి విద్య సంస్థల చైర్మెన్ అల్లంకి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్, స్నేహలత,మరియు కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడిగా రాజ్ ఠాకూర్

# ఎన్నికైనందుకు సంబరాలు



**గోదావరిఖని నవంబరు 25 (నినాదం):** రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రెండోసారి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా గంగానగర్ లోని లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం సంబరాలు జరిగాయి. సంఘం అధ్యక్షుడు కందురు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుతూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రాజ్ ఠాకూర్ ప్రజల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న నాయకుడని, ఆయనకు బాధ్యతలు ఇవ్వడం పట్ల సంతోషంగా ఉందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. ఖాజా మొహినుద్దీన్, తంగెళ్ల పాండు రంగారావు, గంధ్ర రఘుపతి రావు, కర్రి తరుణ్ కుమార్, యం.డి. అర్షద్, వైద్య శ్రీనివాస్, యం.డి. సలీం పాషా, అన్న రాంరెడ్డి, గుడికందుల లచ్చయ్య, సయ్యద్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

**సుల్తానాబాద్, నవంబర్ 25(నినాదం):** సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ గ్రామం లోని కస్తూరిబా బాలికల హాస్టల్ యందు అసిస్టెం ట్ కుక్ గా పనిచేయుటకు ఆసక్తిగల మహిళ అ భ్యర్థులనుండి దరఖాస్తులుకోరుచున్నామని మం డల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య అన్నారు. సుల్తానాబాద్ మండలానికి చెందిన ఎస్సీ కేటగిరి కి చెందిన వారై, ఏడవ తరగతి ఉత్తీర్ణత సాధించి 25నుండి 55 సంవత్సరాల వయసు వారు అర్హు లు అని, అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు రేపటి నుండి అనగా 26, నుండి 30 వరకు భూపతిపూ ర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్పెష లా ఫీసర్ నకు దరఖాస్తులు సమర్పించవలసిన దిగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తె లియజేశారు. మరిన్ని వివరాలకు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం భూపతిపూర్ నందు సంప్రదించగలరు.





## రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఇంటికి తీసుకెళ్తాం :

## అంబేద్కర్ యువజన సంఘం



**గోదావరిఖని నవంబరు 25 ( నినాదం):** భారత రాజ్యాంగ అమలు 75 సంవత్సరాల సందర్భంగా ఈ నెల 26 నుండి డిసెంబర్ 6 వరకు విస్తృత స్థాయిలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ భవన నిర్మాణ కమిటీ నాయకులు బొంకూరి మధు, పులి మోహన్ తెలిపారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగం వల్లే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు శ్రమించి దేశానికి రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు.ఈ నెల 26న రామగుండం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు ప్రారంభమై, జిల్లాలోని 14 మండలాలు, 3 మున్సిపాలిటీల్లో జరగనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గొర్రె రమేశ్, కొంకటి లక్ష్మణ్, కాంపెల్లి సతీష్, ఇరుగురాళ్ళ కిష్టయ్య, ఆకునూరి బాలాంకుస్, దాసరి రామస్వామి, శశిభూషణ్, మహేందర్, పంజా అశోక్, గొర్రె నరసింహారావు, యాసాల చిరంజీవి, శంకర్, పోచయ్య, సమ్మయ్య, నవాబ్, శేఖర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా వ్యవస్థ బలోపేతం.. కార్పొరేట్ జీఎం తనిఖీ



**గోదావరిఖని నవంబరు 25 ( నినాదం):** కొత్తగూడెం కార్పొరేట్ జీఎం (సెక్యూరిటీ) సి.హెచ్. లక్ష్మీ నారాయణ రామగుండం రీజియన్ సెక్యూరిటీ విభాగాన్ని పరిశీలించారు. అనంతరం జీఎం కార్యాలయంలో అధికారులతో సమావేశమై ఏరియా పరిధిలో 60 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చెక్‌పోస్టుల్లో హై సెక్యూరిటీ సీసీ కెమెరాలు అమర్చి నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. సిబ్బందికి లాఠీలు, టార్చ్‌లైట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. కొత్తగా చేరిన జమేదార్లకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్‌లు ఇచ్చినట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న జూనియర్ ఇన్స్పెక్టర్ పోస్టులకు త్వరలో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అంతేకాక ఈ నెలాఖరులో పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా, ఆర్జీ%-%1 జీఎం కార్యాలయంలో యెస్.ఓ.టు జీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జీఎంకు ఘన సన్మానం చేశారు. పూలమాలలు, శాలువాలు అందజేసి జ్ఞాపికను ఇచ్చి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఐఇడి ఆంజనేయులు, డిజీఎం సివిల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అఫ్రీన్ సుల్తాన్, సురేష్, లక్ష్మిరాజు, వేణు, శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, సాంబశివరావు, వీరారెడ్డి, సెక్యూరిటీ అధికారులు చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవట్రస్టు ఆధ్వర్యంలో 28న మెగా ఉద్యోగమేళా

-సద్వినియోగం చేసుకోవాలని నేతల పిలుపు




**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 25 (నినాదం):** యాదవ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నవంబర్ 28న మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శిలారపు పర్వతా లు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, యాదవ చారిటబుల్ ట్రస్టు 9 వ వార్షికోత్సవం సందర్భంగా జాబ్ మేళా చేపడుతున్నట్లు, వెయ్యిమంది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు కల్పించేవిధంగా ప్రణాళి కలు చేసినట్లు వివరించారు. నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.పెద్దపల్లి సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు జరుగునని తెలిపారు.అనంతరం జాబ్ మేళా పోస్టరును ఆవిష్కరించారు.ఈ సమావేశంలో నాయకులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రామగుండంలో రాక్షస పాలన రాజ్యమేలుతోంది

-మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని నవంబరు 25 ( నినాదం): రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియంతలా వ్యవహరిస్తున్నాడని, మైసమ్మ దేవాలయాల కూల్చివేత ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తీవ్రమైన డిమాండ్ చేశారు. కళ్యాణ్‌నగర్ చౌరస్తా నుండి బీఆర్ ఎస్ శ్రేణులతో భారీ ర్యాలీగా బయలుదేరి 'ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం' ముట్టడి కార్యక్రమం చేపట్టగా పోలీసులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటిచందర్, నాయకులను అరెస్టు చేసి జైపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం మాట్లాడిన చందర్..రాక్షస పాలన%ొ% నియంత పాలన గత రెండు సంవత్సరాలుగా చిరు వ్యాపారుల కూల్చివేతల పర్వం సాగుతోందన్నారు. పూర్వ వైభవం పేరుతో చిన్న వ్యాపారులను రోడ్డున పడేసే పాలన ఇది రాక్షస పాలన" అని విమర్శించారు. పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుళ్లు ఎలా కూల్చబడ్డాయి? దానికి బాధ్యత ఎవరిది? అనేది ఎమ్మెల్యే చెప్పాల్సిన విషయమన్నారు. గుడులను కూల్చిన వారిపై కఠిన చర్యలు, కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా పాలన కాదు, పోలీసు పాలన శాంతియుత ర్యాలీపై అక్రమంగా కేసులు పెట్టి, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని చందర్ మండిపడ్డారు. చిరువ్యాపా రుల సమస్య గాంధీనగర్, ఎన్టీసీసీ ఏరియా, స్థానిక చౌరస్తాల వద్ద చిన్న దుకాణాలను కూల్చివేయడం వల్ల వందలాది కుటుంబాలు రోడ్డున పడిపోయాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి నిర్మిస్తున్న నూతన వ్యాపార సముదాయంలో కూల్చివేతలకు గురైన చిరు వ్యాపారులకు ఉచితంగా దుకాణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మైసమ్మ దేవాలయాలు కూల్చిన వారిపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోడ్డు రవీందర్, బాదె అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, నారాయణదాసు, మారుతి, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు, బుర్రి వెంకటేష్, సట్టు శ్రీనివాస్, నీరటీ శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, జిట్టవేన ప్రశాంత్, కిరణ్ జీ, చింటూ, ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యారెడ్డి, లక్ష్మి, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ఐ జాతీయ పోటీలకు

## ఎంపికైన పెద్దపల్లి కరాటే క్రీడకారులు



**గోదావరిఖని నవంబరు 25 ( నినాదం):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్కూల్ గెమ్స్ ఆఫ్ ఫెడరల్ ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా కరాటే క్రీడకారులు అత్యంత ప్రతిభ కనబర్చారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో అండర్ 14 విభాగంలో 23,24 తేదిల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సెలెక్షన్ లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఎం.ముక్తి శ్రీ, సునీహ సుల్తానా, పవన్ కుమార్ బంగారు పథకాలు సాధించారు. 26 హేమలత మహాజీ,- 20 బాలుర విభాగంలో బి శ్రీమన్ కాంస్య పతకం సాధించారు. డిసెంబర్ 14 నుండి 19 వరకు మధ్యప్రదేశ్ ఇండోర్ లో స్కూల్ గెమ్స్ ఫెడరేషన్ ఇండియా జాతీయ పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికైయ్యారు. రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనా క్రీడాకారులను జపాన్ షటోరియో కరాటే స్కూల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తగరపు శంకర్, రాష్ట్ర కార్యదర్శి, ఎం రమేష్, కోశాధికారి, శ్రీనివాస్ యాదవ్ , జపాన్ సిటోరియో కరాటే స్కూల్ గౌరవ అధ్యక్షులు రాజ్ కుమార్ ,స్పందన క్లబ్ సెక్రటరీ డాక్టర్ కె నరేంద్ర సోని , స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, బి పరమేష్, శ్రావణ్ కుమార్ పటేల్, రోహిత్ కుమార్, నిదేశ్ కుమార్, శైలజ, సంజన, అభిజ్ఞ, శుభ శ్రీ, మరియు తల్లిదండ్రులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## గురుకులం భవన

## ఓనర్ పై కేసు నమోదు చేయాలి

-రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పీక కిరణ్



**మంథని నవంబర్ 25( నినాదం):** మంథని పట్టణంలోనీ గిరిజన గురుకుల బాలికల జూనియర్ కళాశాల భవనం ఓనర్ కళాశాలకు తాళం వేయడం సిగ్గుచేటని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీక కిరణ్ యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు అన్నారు. అధికారుల పర్మిషన్ లేకుండా గురుకులంలో చొరబడి విద్యార్థు లను మహిళ అధ్యాపకులను భయభ్రాంతుల గురిచేసిన భవన ఓనర్ భర్త అయినా మురళీధర్ రెడ్డి పై %బాజ,ూ% అట్రాసి టీ, మహిళా వేధింపు చట్టం కేసు నమోదు చేయాలన్నారు. మురళీధర్ రెడ్డి అధికారులను ఉద్యోగులను దూషించిన భాష సిసి ఫుటేజ్ లో రికార్డ్ అయి ఉన్నాయని పోలీసులు సుమోటుగా స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. 2019 ప్రారంభమైన గిరిజన మహిళ జూనియర్ కళా శాల 88 నెలలు గడిచి 60 లక్షలు పొందాడని భవన మరమ్మ త్తులు చేయలేదని ఇప్పటికీ కరెంటు బోర్డులు వేలాడుతున్నాయని ఆయన ప్రవర్తనకు ఇదే నిదర్శనం అని మండిప డ్డారు. భవనంలో రెండు గ్రూపులు మాత్రమే నడుస్తున్నాయని అదనంగా వచ్చిన రెండు గ్రూపులు భవన సామర్థ్యం పోకపో వడంతో రద్దు చేయబడ్డాయని, భవనం చుట్టూ ప్రహరీ గోడ లేదని విద్యార్థులకు సెక్యూరిటీ లేక ఇబ్బంది పడుతున్నా రని,అలాగే భవనం ముందు ఎటువంటి నీడ లేకపోవడంతో తల్లిదండ్రులు ఎండలోనే కూర్చుండవలసి వస్తుందని ఆరో పించారు. గిరిజన శాఖ అద్దె భవనం కిరాయి ఇవ్వకుంటే జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు తాళం వేయాలి, లేక హైదరాబాదులో ఉన్న గిరిజన శాఖ కార్యాలయానికి తాళం వేయాలి కానీ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను భయ ఆందోళనకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి




**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 25 (నినాదం)** ప్రజలచే ఎన్నుకోబడిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీక్రిష్ణ ప్రోటోకాల్ విషయంలో అధికారులు వివక్ష చూపెట్టడం దారుణమని మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ రెండేళ్ళుగా ఎంపి పట్ల చూపెడుతున్న వైఖరి గర్హనీయమన్నారు. ఈనెల 24న జరిగిన ఇందిరమ్మ సంబరాలు చీరల పంపిణి కార్యక్రమానికి ఎంపి వంశీక్రిష్ణను ఆహ్వానించకుండా అవమానపరిచారని ఆవేదన చెందారు. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్న కార్యక్రమంలో స్థానిక ఎంపికి ప్రోటోకాల్ ఉండదా అని ప్రశ్నించారు. ఇదేవిషయమై అనేక మార్లు లిఖితపూర్వకంగా లేఖలు ఇచ్చినప్పటికీ,అధికారుల తీరులో మార్పు రావడం లేదన్నారు. ప్రోటోకాల్ విషయంలో ఎంపి గడ్డం వంశీక్రిష్ణను అవమానించిన జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండారి సునిల్ గౌడ్,పెరుక నవీన్,గంగుల సంతోష్,తాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే,కుంపు పోటీల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ

-అభినందించిన ఐపీఎస్ అధినేతలు కృష్ణప్రియ సంజీవ్ కుమార్




**సుల్తానాబాద్, నవంబర్ 25 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ ప బ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే, కుంపు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథ కాలు సాధించారు. ఈనెల 22న పెద్దపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే,కుంపు ఛాంపి యన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో ఏ తరుణ్, వి మనోబి రామ్ బంగారు పథకాలు సాధించగా కట,విభాగం లో జి ధనుష్,ఎం. సంచిత్ , పి అభిరామ్ రజత పథకాలు సాధించారు.చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ అభినందించారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 25 నినాదం :**మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు మంగళవారం ధర్మపురి నియోజకవర్గ వడ్డీలేని ఋణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభంతో పాటు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3.50 లక్షల మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని ఋణాలు సోమవారం విడుదల చేయగా జగిత్యాల జిల్లాలో 2025-26 వ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 11,825 స్వయం సహాయక సంఘాలకు రూ.10.69 కోట్లు వడ్డీ లేని ఋణాలు విడుదల అయ్యాయని తెలిపారు.మహిళలు ఆర్థికంగా మరియు అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని తెలిపారు. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పథకం ప్రారంభించి అందిస్తున్న చీరల రంగు, డిజైన్లు చాలా బాగున్నాయని మహిళలు తెలపడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న అర్హులైన లబ్ధిదారులకు వారికి నేరుగా 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 10853 ఇండ్లు మంజూరు అయ్యాయని కొంతమంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహ ప్రవేశ కార్యక్రమాలకు మమ్మల్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న, ఆన్లైన్ లో దరఖాస్తు, నేరుగా నాకు గానీ, జిల్లా కలెక్టర్ కు గానీ దరఖాస్తులు ఇచ్చినవారికి అర్హులైన వారిని ఎంపిక చేసి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడవాలని, మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అనేక రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అనగా మహాలక్ష్మి పథకం, ఉచిత కరెంటు 200 యూనిట్ల వరకు, 500/- రూపాయలకు సిలిండర్, రేషన్ కార్డులు, 6 కిలోల సన్న బియ్యం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.మీ మద్దతుతో మా ప్రజా ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను మహిళలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్డీ లేని ఋణాల పంపిణీ గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తదనంతరం మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాల చెక్కును అందించారు. ఈ కార్యక్రమం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసుధన్, డీఆర్డీవో రఘువరన్ , ఎమ్మార్వో, ఎంపీడీవో , స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే పాదయాత్ర

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర చేపట్టడం జరిగిందని, ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ బాగ్ కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కాలనీలో జలమండలి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా శ్రీ బాగ్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుందని, ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్లపై ప్రవహిస్తుందని, డ్రైనేజి సమస్య తీవ్రమైనదని, ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ బాగ్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీలో పాదయాత్ర చేయడం జరిగినదని అన్నారు. శ్రీ బాగ్ కాలనీలో నెలకొన్న డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, సత్వర చర్యలు చేపట్టాలని జలమండలి అధికారులకు గాంధీ ఆదేశించారు. అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన, డ్రైనేజి, రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన ఔట్ లెట్ సమస్యను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు. ఎల్లవేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం శరత్ రెడ్డి, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మోహన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**అవగాహన, నిబంధనల పాటింపుతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్**
**నివారణకు పోలీసు శాఖ తరఫున బహుముఖ వ్యూహం**
**బ్లాక్ స్పాట్ల గుర్తింపు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీపీ గౌష్ ఆలం**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, నవంబర్ 25(నినాదం):** రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, కేవలం అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన 'జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ' సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీస్, మున్సిపల్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, ఆర్టీఏ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను వివరించారు. ఆయా చోట్ల అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ఇందుకు అవసరమైన అనుమతులు, సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు కూడా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ తరఫున 'బహుముఖ వ్యూహం' అమలు చేస్తున్నామని తెలిపారు. ?కరీంనగర్ నుంచి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి వెళ్లే మార్గాల్లో ప్రమాదాల తీవ్రత ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ?అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యమే ప్రమాదాలకు ముఖ్య కారణాలని తెలిపారు. ?రోడ్డు ప్రమాదాల నివారణకు డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రమాదాల నివారణకు 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పరిసరాలను గమనిస్తూ నడపడం తారకమంత్రం వంటిదని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేసేలా చూడాలని, పార్కింగ్ నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.?ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అర్బన్ శ్రీకాంత్ చక్రవర్తి, ఏసీపీలు విజయకుమార్, వెంకటస్వామి, శ్రీనివాస్, యాదగిరి స్వామి, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌లపై ఆరా తీసిన కేంద్ర మంత్రి సంజయ్



**కరీంనగర్, నవంబర్ 25(నినాదం):**స్థానిక సంస్థల ఎన్నికల కు సంబంధించి తిమ్మాపూర్ మండల రిజర్వేషన్ ల పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి అత్తమ్మ మృతి చెందిన సందర్భంగా మహాత్మానగర్ గ్రామానికి వచ్చిన కేంద్ర మంత్రి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తో మాట్లాడుతూ, రిజర్వేషన్ ల పై,పోటీ చేసే అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, మోసపూరిత గ్యారంటీ లపై బీజేపీ ముద్రించిన కరపత్రాలను, ప్రతీ బూత్ లో గడప, గడప కు అందేలా బూత్ అధ్యక్షుల ద్వారా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామ పంచాయతీ కి నిధులు ఎక్కువగా వస్తాయానే విషయాన్ని ప్రచారం చేయాలని పేర్కొన్నారు.అనంతరం నేరుగా హైదరాబాద్ పయనమయ్యారు.

# ప్రజాప్రభుత్వంలో ప్రజల భద్రతకే పెద్దపీట

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**నినాదం, ధర్మపురి ప్రతినిధి :** ప్రజల భద్రత - సౌకర్యాలకే ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ధర్మపురి నియోజక వర్గంలో విద్యుత్ పరంగా నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికలు తో కూడిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లెలో ఇండ్ల పైనుండి వెళ్లుతున్న విద్యుత్ లైన్ల పునరుద్ధరణ పనుల కోసం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రత, సౌకర్యాల కోసం నిరంతరం పని చేస్తుందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఇళ్లపై నుండి వెళ్లే 33 KV, 11KV, LT విద్యుత్ లైన్లను మార్చడం - విద్యుత్ సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వం 4.03 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ లైన్ల మార్పు ద్వారా గతం లో జరిగిన విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ప్రజల భద్రత, సౌకర్యం మరింత మెరుగవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం మండలానికి చెందిన అర్హులైన 60 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేశారు.ఇందిరా మహిళా శక్తి ద్వారా మంజూరు అయిన చీరలను సోదరీమణులకు అందచేశారు.

NINADAM CINEMA

# 28న అఖండ-2 ప్రీరిలీజ్ ఈవెంట్

**ముఖ్య అతిథిగా రానున్న సిఎం రేవంత్**




నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో అఖండకు సీక్వెల్ గా వస్తున్న చిత్రం 'అఖండ-2. ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సంచలనం సృష్టించింది. ఇటీవల వచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ జాజికాయ జాజికాయ భారీ వ్యూస్ రాబట్టిన ఈ సెన్సేషన్ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. డిసెంబర్ 5న అఖండ 2 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో జోరు పెంచింది టీమ్. అందులో భాగంగానే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రాబోతున్నారు. ఇందుకు సంబంధించి అనౌన్స్ మెంట్ కూడా రాబోతుంది. అలాగే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని కూడా మరో అతిథిగా పిలిచేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. కానీ బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉండడం వల్ల రావడం కుదరడం లేదట. సినిమా రిలీజ్ అయ్యాక సక్సెస్ మీట్ కి బన్నీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు డిసెంబరు 4న రాత్రి నుంచే ప్రీమియర్లు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ అనుమతుల కోసం నిర్మాతలు ఎదురు చూస్తున్నారు.

## భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే

**కొట్టిపడేసిన హీరో రామ్**




ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళుతున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.

## హరిణ్యారెడ్డితో 27న రాహుల్ పెళ్లి

**సంగీత్ వేడుకల్లో క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ రాక**



స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకి కాబోయే భార్య హరిణ్యా రెడ్డికు ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. నవంబర్ 27న జరగనున్న వారి వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతు న్నాయి. సంగీత్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్న ఈ సమయంలో రాహుల్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి హరిణ్య తెగ ఫిదా అయింది. టీమ్‌ఇండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ని స్వయంగా సంగీత్ వేడుకకు ఆహ్వానించి, తన కాబోయే భార్యకు రాహుల్ స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు. చాహ ల్‌ను చూసి హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హరిణ్య తన సోషల్ మీడియాలో .. ఇంత పెద్ద గిఫ్ట్ నా జీవితంలో మర్చి పోలేను. థ్యాంక్ యూ రాహుల్! అంటూ చాహల్‌తో దిగిన ఫోటోలు సోషల్ మీడి యాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. హరిణ్యా రెడ్డి చాహల్‌కు వీరాభిమాని. ఆమె తన పోస్ట్‌లో మా సంగీత్‌కు వచ్చి మా వేడుక ను ప్రత్యేకం చేసినందుకు చాహల్ గారికి ధన్యవాదాలు అని రాసింది. ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డి, క్రికెటర్ చాహల్ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల రాహుల్, హరిణ్యా కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. హరిణ్యా రెడ్డి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె. నిశ్చితార్థం సమయంలో కూడా రాహుల్ ఆమెకు ఖరీదైన హ్యాండ్‌బ్యాగ్ గిఫ్ట్ చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. నవంబర్ 27 ఉదయం 5 గంటల సమ యంలో వీరి వివాహం జరగనుందని తెలుస్తుంది. కాగా, 'నాటు నాటు' పాట ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చు కున్న రాహుల్ సిప్లిగంజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అభినందించిన విషయం తెలిసిందే.బోనాలు, వినాయక చవితి స్పెషల్ పాటలతో రాహుల్‌కు అపారమైన క్రేజ్ ఉంది. ఓల్డ్ సిటీ నుంచి మొదలైన అతని ప్రయాణం ఆస్కార్ స్థాయిని తాకింది.

## 28న నెట్‌ఫ్లిక్స్‌లో మాస్ జాతర రిలీజ్




మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళ్లు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ఫ్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలీజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.

## వారణాసి లెవల్లో ఎన్టీఆర్-నీల్ మూవీ ప్రమోషన్ ?



వారణాసి మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారాణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా, మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్' పేరు ఇంకా నిర్ధారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. 'డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతారం చూపించబోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది. ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో 'టైటిల్ రివీల్ ఈవెంట్' అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది. అదే మోడ్‌లో ఎన్టీఆర్ -నీల్ ప్రాజెక్ట్ కూడా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది.

## రాజాసాబ్ పాటకు భారీగా వ్యూస్..లైక్స్

**మూవీపై నిర్మాతల్లో పెరిగిన విశ్వాసం**




ప్రభాస్ హీరోగా పాన్ ఇండియా సినిమా ది రాజా సాబ్ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది కల్కితో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ సినిమాపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23 విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా,ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335.4ఐ లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100ఐ లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది. ఇది ప్రభాస్ క్రేజ్‌కి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పాట విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్‌కు భారీగా అభిమానులు హాజరై మాస్ సెలబ్రేషన్స్ చేశారు. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో 'ది రాజా సాబ్'పై అంచనాలు మరింతగా పెరిగాయి. త్వరలో రానున్న ట్రైలర్, మిగతా పాటలు ఎలా ఉండబోతున్నాయి, సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా ఎంతటి మాస్ స్టార్మ్ సృష్టించబోతుందో అనే ఆసక్తి పెరుగుతోంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787